

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

అనంతపురం fb.com/vaartha

Published from Anantapur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

5-12-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 307 పేజీలు: 08+4 వెల: 6.50


**104 యేళ్ల వృద్ధునికి జైలు నుంచి విముక్తి**

**వ్యోమగాములు లేని గగన్‌యాన్-2025లో..**

## ఎంఎస్‌ఎంఇలుగా
# స్వయం సహాయక సంఘాలు

### ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త ఉండాలి
### మహిళలుసొంత కాళ్లపై నిలబడేలా ఉపాధికల్పన
### ఐదు కేటగిరీలుగా ఎస్‌హెచ్‌జీలు: సిఎం చంద్రబాబు



**విజయవాడ, డిసెంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి :** ప్రతి కుటుంబానికి ఒక పారిశ్రామికవేత్త (వన్ ఫ్యామిలీవన్ ఎంటర్‌ప్రెన్యూర్) లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా పురోగతి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. సెర్ప్, మెప్మా అధికారులతో సిఎం చంద్రబాబు రివ్యూ మిట్‌ను నిర్వహించారు.స్వయం సహయక సంఘాలు ఉత్పతి రంగంలో మంచిఫలితాలు సాధించే దిశలో ప్రభుత్వం అండగా ఉండాలని ఆదేశించారు. మహిళలు సొంత కాళ్ల మీద నిలబడేలా వారికి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం మరో అడుగు ముందుకేసింది. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం సిఎం చంద్రబాబు సిద్ధమన్నారు.

ఎంఎస్‌ఎంఇలుగా స్వయం సహాయక గ్రూపు మహిళలకు ప్రోత్సాహం కల్పించి పారిశ్రామిక వేత్తలు ఎదిగేందుకు సహకరించాలని వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. అందులో భాగంగావన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యాచరణలో స్వయం సహాయక సంఘాలకు ప్రాధాన్యం ఇవ్వాలని సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. ఎంఎస్‌ఎంఇలుగా స్వయం సహాయక సంఘాలు ఎదిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వవన్ ఫ్యామిలీవన్ ఎంటర్‌ప్రెన్యూర్ లక్ష్యానికి అనుగుణంగా రాష్ట్రంలోని స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా పురోగతి సాధించేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సెర్ప్, మెప్మా అధికారులను ఆదేశించారు. ఇందు కోసం అన్ని ఎస్‌హెచ్‌జీలను వాటి ఆదాయ ఆర్జన బట్టి ఐదు కేటగిరీలుగా విభజించాలని సూచించారు. ఏడాదికి రూ.లక్ష కన్నా తక్కువ ఆదాయం వచ్చే గ్రూపును నాన్ లాక్‌పతిగా, రూ.లక్ష నుంచి రూ.10 లక్షలు వరకు లాక్‌పతి, రూ.10 లక్షలు పైన సంపాదిస్తే మైక్రో రూ.50 లక్షలు కన్నా అధికంగా ఆదాయం వస్తే స్మాల్, రూ.కోటి కన్నా ఎక్కువ ఆర్జిస్తే మీడియం కేటగిరీలుగా విభజించాలని అన్నారు. అలాగే వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగం వారీగా ఆదాయ వివరాలు ఉండాలని తెలిపారు.

డోన్ దీదీ పథకాన్ని స్వయం సహాయక సంఘాలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. స్వయం సహాయక సంఘాలను ఎంఎస్‌ఎంఇలుగా రిజిస్ట్రేషన్ చేసే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని చంద్రబాబు ఆదేశించారు. తద్వారా కేంద్ర ప్రభుత్వం వివిధ పథకాల కింద అందించే ప్రోత్సాహకాలతో ఆయా సంఘాలకు లబ్ది చేకూరుతుందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కనీసం లక్ష ఎంఎస్‌ఎంఈ రిజిస్ట్రేషన్లు అయినా చేయాలని తెలిపారు. ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్‌లను వినియోగించుకుని ఆర్థికంగా బలోపేతం అయ్యేలా స్వయం సహాయక బృంద సభ్యులకు శిక్షణ అందించాలని >>2

## భూ ప్రకంపనల ప్రభావం స్వల్పమే

**రిక్టర్‌పై 3 పాయింట్లలోపే నమోదు**

**విజయవాడ, డిసెంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉదయం ఆంధ్రప్రదేశ్‌లోని ఎన్టీఆర్ జిల్లా నుంచి విశాఖ జిల్లా వరకు స్వల్పంగా సంభవించిన భూప్రకంపనలు రిక్టర్ స్కేలుపై మూడు పాయింట్ల లోపే నమోదై ఉంటుంది. రాష్ట్రంలో పలు చోట్ల రెండు నుంచి మూడు సెకన్ల మాత్రమే భూమి కంపించింది. ఇది ఫీబుల్ స్థాయిగా నిర్ధరణ అయింది. తెలంగాణ ములుగు జిల్లాలో 5.3 తీవ్రత నమోదు కాగా.. ఏపీలో రాజమండ్రి వరకు 230 కిలోమీటర్ల వాయువ్య దిశలో దాని ప్రభావం 2.9 లోపుగా ఉంటుంది. ఏపీలో చాలా స్వల్ప స్థాయిలో భూమి కంపించిందని, 12 స్థాయిలతో కూడిన భూకంప తీవ్రత జాబితాలో ఇది రెండో స్థానమే నని కూర్మనాథ్ వెల్లడించారు. దీన్ని ఫీబుల్ స్థాయి అని పిలుస్తారని ఆయన చెప్పారు. ఫీబుల్ స్థాయిలో భూకంపం >>2

## పిఎస్‌ఎల్‌వి-సి59 ప్రయోగం నేటికి వాయిదా

- సాంకేతిక వైఫల్యమే కారణం
- నేటి సాయంత్రం 4.12 గంటలకు ప్రయోగిస్తాం: ఇస్రో
- ఉపగ్రహ శ్రేణి ప్రోబా3 లోనే సమస్య?

## ఇంటర్ విద్యార్థులకూ మధ్యాహ్న భోజనం

**- మంత్రి లోకేష్**



**విజయవాడ డిసెంబరు 4 ప్రభాత వార్త ప్రతినిధి:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని మానవవనరుల శాఖ మంత్రి నారా లోకేష్ నిర్ణయించారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2018లో వీరికీ ఈ పథకం ఉండేది. అప్పట్లో కళాశాలల్లో హాజరు గణనీయంగా పెరిగింది. 2019లో జగన్ ప్రభుత్వం ఈ పథకాన్ని రద్దుచేసింది. ఇప్పుడు మళ్లీ టిడిపి అధికారంలోకి రావడంతో ఈ పథకాన్ని అమలు చేయాలని మంత్రి నిర్ణయించారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ పదోతరగతి పూర్తిచేసిన పేద విద్యార్థుల్లో డ్రాపౌట్స్ ఎక్కువగా ఉన్నారు. ప్రభుత్వ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అందించడం ద్వారా డ్రాపౌట్స్‌ను >>2



## రైల్వే ఎన్నికలలో తొలిరోజు 52.7శాతం పోలింగ్

**గుంతకల్లు రైల్వే,డిసెంబరు 4,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాలతో సహా దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో రైల్వే కార్మిక సంఘాల గుర్తింపుకై జరుగుతున్న ఎన్నికలు తొలిరోజు పోలింగ్ ముగిసే సమయానికి 52.70 శాతానికి చేరుకోవడం అందరిని సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తోంది. ఏపి, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో మొత్తం 10డివిజన్‌లలో మొత్తం 170పోలింగ్ కేంద్రాలలో 78,434మంది ఓటర్లకు గాను తొలిరోజు 41,342మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నట్లు ఎన్నికల అధికార వర్గాల సమాచారం. తొలిరోజు పోలింగ్ ముగిసే సమయానికి రైల్వే జీఎం కార్యాలయంలో (హెడ్ క్వార్టర్స్) 64.02శాతం ఓట్లు పోల్ కాగా సికింద్రాబాద్ డివిజన్‌లో-48.60శాతం ఓట్లు పోల్‌కాగా, హైదరాబాద్-48.72శాతం, విజయవాడ- 52.49 శాతం, గుంతకల్లు డివిజన్-52.86 >>2

## నేడే 'మహా' సిఎం ప్రమాణం

### ఫడ్నవిస్‌తోపాటు షిండే, అజిత్‌లు కూడా

**ఆజార్ మైదాన్‌లో భారీ ఏర్పాట్లు**

**ముంబయి,డిసెంబరు 4:** మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిపై నెలకొన్న ఉత్కంఠ ఎట్టకేలకు వీడింది. బిజెపి శాసనసభా పక్ష నాయకుడిగా దేవేంద్ర ఫడ్నవిస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం విధాన్‌సభ ఆవరణలో జరిగిన బిజెపి శాసనసభా పక్ష సమావేశంలో కేంద్ర పరిశీలకులు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సిఎం >>2



నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి కందుల

## సాంస్కృతిక వైభవాన్ని పునరుద్ధరిస్తాం

**-మంత్రి కందుల దుర్గేష్**

**నాటక అకాడెమీ చైర్మన్‌గా గుమ్మడి గోపాలకృష్ణ ప్రమాణం**

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్తప్రతినిధి:** కళలు సాంస్కృతిక వైభవాన్ని వైభవాన్ని పునరుద్ధరించటమే మా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర పర్యటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫి శాఖామాత్యులు కందుల దుర్గేష్ అన్నారు. నృత్య, నాటక, సృజనాత్మకత, సాంస్కృతిక అకాడమీలతో కళారంగానికి పూర్వ వైభవం తీసుకువస్తామని ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత మరియు సంస్కృతి సమితి ఆధ్వర్యంలో విజయవాడ దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వర రావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో గాన గంధర్వులు, పద్మశ్రీ ఘంటసాల 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ నాటకఅకాడమీ ఛైర్మన్‌గా గుమ్మడి గోపాలకృష్ణ ప్రమాణ స్వీకారమహోత్సవం అత్యంత వేడుకగా నిర్వహిం >>2

## వ్యవసాయం, గ్రామీణాభివృద్ధిలో
# నాబార్డు కీలకం

### విజయవాడలో ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభించిన మంత్రులు కింజారపు, పయ్యావుల

### కౌలు సమస్యల పరిష్కారానికి త్వరలో ప్రత్యేక చట్టం: మంత్రులు

### డ్రోన్లతో వ్యవసాయానికి చర్యలు



బుధవారం నాబార్డు ప్రాంతీయ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు కింజారపు, పయ్యావుల

**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చట్టం. తీసుకుని వస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పశుసంవర్ధక, పాడి పరిశ్రమాభివృద్ధి, మత్స్య శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రానికి గ్రోత్ ఇంజన్ వ్యవసాయ మన్నారు.అందుకే ప్రభుత్వం వ్యవసాయానికి ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తోందన్నారు.రాష్ట్రాభివృద్ధికి నాబార్డ్ తనవంతు కృషి చేస్తోందని అన్నారు.బుధవారం విజయవాడలోని స్టాలిన్ సెంట్రల్ కాంప్లెక్స్‌లో నేషనల్ బ్యాంక్ ఫర్ అగ్రికల్చర్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ (నాబార్డ్) ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయాన్ని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభా వ్యవహారాల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్, నాబార్డ్ ఛైర్మన్ షాజీ కెవి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ. నాబార్డ్ ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయాన్ని విజయవాడ నడిబొడ్డున ఏర్పాటు చేయడం శుభపరిణామం అన్నారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంతో పాటు అక్కడ మౌలిక సదుపాయాలు కల్పించడంలో నాబార్డ్ విశేష కృషి చేస్తోందన్నారు. స్వర్ణాంధ్ర2047 లక్ష్యంతో వ్యవసాయ రంగానికి సిఎం చంద్రబాబు పెద్దపీట వేస్తూ ముందుకెళ్తున్నారని తెలిపారు. ఇటీవల ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.45 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో వ్యవసాయం, అనుబంధ రంగాలు, గ్రామీణప్రాంతాలను అభివృద్ధి చేయడంలో నాబార్డ్ కీలక >>2

## వెలగపూడిలో సిఎం చంద్రబాబు సొంతిల్లు!

**విజయవాడ డిసెంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** వెలగపూడిలో సొంతింటిని నిర్మించుకునే ఆలోచనలో సిఎం చంద్రబాబు పడినట్లు కీలక సమాచారం. గత పదేళ్లుగా ఆయన కృష్ణా నది ఒడ్డున ఉండవల్లి కరకట్ట మార్గంలోని లింగమనేనికి చెందిని అతిథిగృహంలో ఉంటున్నారు. అమరావతి నిర్మాణం పనులు ఒక స్థాయికి వచ్చిన తరువాత వెలగపూడిలో సచివాలయానికి దగ్గరగా సొంతిల్లు నిర్మించుకుంటానని చంద్రబాబు చెబుతూ వచ్చారు.ఈ క్రమంలో ఆయన ఇటీవల రాజధాని ప్రాంతంలో ఇంటిస్థలం కొనుగోలు చేశారు. వివిధ ప్రాంతాల్లో అన్వేషించిన అనంతరం వెలగపూడి రెవెన్యూ పరిధిలోని ఈ స్థలాన్ని ఎంపిక చేశారు. 25వేల చదరపు గజాల ఈ ప్లాట్ ఈ-6 రోడ్డుకు ఆనుకొని ఉంది. ఇది ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు రైతుల పేరిట ఉన్న రిటర్నబుల్ ప్లాట్. ఇప్పటికే ఆ రైతులకు డబ్బు చెల్లించినట్లు తెలిసింది. దీనికి నాలుగు వైపులా రోడ్డు ఉంది. రాజధానిలో కీలకమైన సీడ్ యాక్సెస్ మార్గం కూడా దీని పక్కనుంచే వెళ్తుంది. గెజిటెడ్ అధికారులు, ఎన్జీవోల నివాసర సముదాయాలు, న్యాయమూర్తుల బంగ్లాలు, తాత్కాలిక హైకోర్టు, విట్, అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ తదితర కీలక భవనాలు ఈ ప్లాట్‌కు రెండు కి.మీ పరిధిలోనే ఉన్నాయి. దాదాపు 5 ఎకరాల్లో ఉన్న ప్లాట్‌లో కొంత విస్తీర్ణంలోనే ఇల్లు నిర్మించి, మిగిలిన స్థలాన్ని ఉద్యానం, రక్షణ సిబ్బందికి గదులు, వాహనాల పార్కింగ్ తదితరాలకు వినియోగించనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ ప్లాట్‌లో వివిధ చోట్ల మట్టి పరీక్షలు చేస్తున్నారు. దీంతో చంద్రబాబు చిరునామా ఇక వెలగపూడి కాబోతుందనే కథనాలు జోరుగా వస్తున్నాయి.

## 3 సమస్యలపై ఇక ఉద్యమం

### రైతులు, కరెంటు ఛార్జీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ఆందోళనలకు సిద్ధం

### ఈ నెల 11, 27, జనవరి 3న ఆందోళనలు: మాజీ సిఎం జగన్



**విజయవాడ,డిసెంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రైతుల సమస్యలు, కరెంటు ఛార్జీల మోత.. ఫీజు రీయింబర్స్‌మెంట్..మూడింటిపై ఆందోళన చేపడుతున్నట్లు మాజీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఈనెల 11, 27, 2025 జనవరి 3న ఈ ఆందోళన కార్యక్రమాలు జరుగుతాయన్నరు. క్షేత్రస్థాయి నుంచి ప్రభుత్వాన్ని నిలదీయడం. ఆయా అధికారిక కార్యాలయాల్లో వినతి పత్రాల సమర్పణ చేపట్టాలని ఆయన పార్టీ శ్రేణులను ఆదేశించారు.తాడేపల్లి క్యాంప్ ఆఫీస్‌లో వైయస్సార్సీ జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులతో మాజీ సీఎం, పార్టీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సమావేశ నిర్వహించారు. పలు అంశాలపై చర్చ. కార్యాచరణ ప్రణాళిక ఖరారు. పార్టీని మరింత బలోపేతం చేసే దిశలో చర్యలపై సమావేశంలో చర్చించారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని వర్గాలను కూటమి ప్రభుత్వం దగా చేస్తున్నదన్నారు. ఆరు నెలల్లోనే కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. ఇంతటి వ్యతిరేకత ఎప్పుడూ, ఎక్కడా చూడలేదు. సూపర్ సిక్స్, సూపర్ సెవెన్.. గాలికెగిరిపోయాయి. చెప్పిన అబద్దాలు, చేసిన మోసాలు ప్రజల్లో కోపంగా మారాయి. ఎక్కడికక్కడ ప్రజలు ప్రశ్నించే పరిస్థితి వచ్చిందన్నారు.

రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నీరు గారిపోయాయన్నారు. రైతులు, విద్యార్థులు, అన్ని వర్గాలు ఇబ్బంది పడుతున్నాయి. అయినా నిరసన వ్యక్తం చేసే పరిస్థితి కూడా లేదు. ప్రశ్నించే వారిపై కేసులు పెడుతున్నారు. రాష్ట్రమంతటా భయాందోళనలు నెలకొన్నాయి. ప్రభుత్వం కేసులు మ్యానుఫ్యాక్చరింగ్ చేస్తోందని వైయస్ జగన్ స్పష్టీకరించారు. ఎక్కడికక్కడ అవినీతి విచ్చలవిడిగా నడుస్తోంది. యథేచ్ఛగా రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోంది.



బుధవారం మంగళగిరిలో కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి అనగాని సత్యప్రసాద్

## అనర్హులకు కేటాయించిన
# ఇళ్ల పట్టాలు వెనక్కి

### లీజు, కేటాయింపు భూముల వినియోగంపైనా పరిశీలన

### రెవెన్యూ సదస్సులో అక్రమాల లెక్క తీస్తాం

**- రాష్ట్ర రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్**

**విజయవాడ,డిసెంబరు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఇళ్ల పట్టాల్లో అవకతవకల నిగ్గు తెలుస్తామని రాష్ట్ర రెవెన్యూశాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.వీడియో రెవెన్యూ సదస్సుల నిర్వహణ నేపథ్యంలో బుధవారం మంగళగిరిలోని సిసిఎల్‌ఎ కార్యాయలంలో జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో మంత్రి అనగాని సత్యప్రసాద్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

భూములకు సంబంధించిన అన్ని రకాల సమస్యలపై రెవెన్యూ సదస్సుల్లో ఫిర్యాదులు తీసుకుంటామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. ప్రతి గ్రామంలోనూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. గత ప్రభుత్వ పాపాల పరంపర కారణంగా భూవివాదాలు పెద్ద ఎత్తున పెరిగిపోయాయని, వాటన్నింటికీ పరిష్కారం చూపేందుకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ సదస్సుల్లో ఆ గ్రామానికి సంబంధించిన అన్ని రకాల భూ రికార్డులను ప్రదర్శిస్తామని చెప్పారు. గ్రామంలో ఉన్న అసైన్డ్ భూములు, ఫ్రీ హోల్డ్ భూములు, లీజ్ భూములు, కేటాయింపు భూములు ఇలా అన్ని రకాల భూముల వివరాలు రెవెన్యూ సదస్సుల్లో ప్రకటిస్తామని చెప్పారు. ఆ గ్రామంలో ఎన్ని ఇళ్ల పట్టాలు మంజూరు చేశారనే వివరాలను కూడా వెల్లడిస్తామని చెప్పారు. గత ప్రభుత్వంలో 22 లక్షల ఇళ్ల పట్టాలను ఇచ్చామని గొప్పగా చెప్పుకున్నప్పటికీ వాటిల్లో పెద్ద సంఖ్యలో లబ్దిదారులు ఇళ్ల స్థలాలు నావి అని చెప్పుకునేందుకు ముందుకు రావడం లేదని, అంటే ఇళ్ల పట్టాల మంజూరులోనూ పెద్ద >>2

సంకల్ప బలం ఉన్నవాడు ప్రపంచం మొత్తాన్నే తనకు అనుకూలంగా మలచుకోగలుగుతాడు.

-గోథే

# రోజులు మారాయి

ఒకప్పుడు కుటుంబ నియంత్రణ పథకాలంటూ ఊదరకొట్టిన దేశాలు ఇప్పుడు సంతానోత్పత్తి శీఘ్రగతిన జరగాలనడం విశేషం. ఇప్పుడు ప్రపంచమంతా ప్రతి జంటకూ అధిక సంతానే ముద్దనే ధోరణిలో ఉన్నాయి. ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ తాజాగా దేశంలో ప్రతిజంట ముగ్గురు పిల్లలకు జన్మనివ్వాలని పిలుపునివ్వడంతో పలువురు రాజకీయ నేతలు మాత్రం ఇదెక్కడి తంటా! అని విమర్శల్లోకి దిగుతున్నారు. సామాజికాంశాలతో ముడిపడి ఉన్న సమస్యకు పరిష్కారం ఏమిటో విజ్ఞులు, శాస్త్రజ్ఞుల మేధావి వర్గంతో చర్చించదగిన విషయం. అలా కాకుండా రాజకీయ ఉద్దండుల నుంచే సంతానోత్పత్తి తగ్గిపోతుందన్న భావనతో పిలుపులు, సందేశాలు వెలువడుతున్నాయి. జనాభాలో క్షీణత వలన సమాజ ప్రగతి మసకబారుతుందన్న వారి ఆలోచనను ఏమాత్రం కొట్టిపారేయలేం. ఆలోచించదగిన విషయమే. గతంలో కుటుంబ నియంత్రణ పద్ధతుల అమలులో చైనాతో పోటీపడినట్లే ఇప్పుడు సంతానోత్పత్తి రేటు పెంచాల్సిన విషయంలో కూడా అదే దేశంతో మనం పోటీ పడుతున్నాం. భారత దేశంలో జనాభా తగ్గుదల ఆందోళనకరమే. జపాన్, చైనా వంటి మిగతా దేశాల దారిలో భారత్ కూడా ఈ అంశంపై ప్రచారంలో దిగింది. ఆ దేశాలు గతంలో కుటుంబ నియంత్రణ చికిత్సలకిచ్చినట్లే ఇప్పుడు సంతానోత్పత్తికి కూడా ప్రోత్సాహకాలు ఇవ్వడం ప్రారంభించాయి. భారతదేశంలోమహిళల సగటు లేదా సంతానోత్పత్తి రేటు 2.1 కంటే తక్కువగా ఉంది. నిజానికిది జనాభా తగ్గుదల లేక నిలకడగా ఉండే రేటుగా భావిస్తుంటారు. ఇక్కడే చిక్కొచ్చిపడింది. ఈ రేటు ఇంకాస్త తగ్గిందంటే జనాభా తగ్గుదలను సూచిస్తుంది. ఇకపై ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఈ భూమ్మీద సమాజం అంతరించిపోతుందన్నది ఒక భయం పట్టుకొంది. భారత జనాభా విధానం ఇదే చెబుతోంది. సమాజ మనుగడ సాధించాలంటే జననాల రేటును పెంచుకోవడం తప్పనిసరి. 1950 ప్రాంతంలో ఒక మహిళ సంతానోత్పత్తి రేటు తన జీవిత కాలంలో 4.7గా ఉండేది. కానీ ఆ తర్వాత కాలంలో బాగా తగ్గిపోయింది. 2017లో సంతానోత్పత్తి రేటు 2.4 శాతానికి తగ్గింది. ఈ అంశంపై యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ వారి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌హెల్త్ మెట్రిక్స్ అండ్ ఇవాల్యుయేషన్ అధ్యయన ఫలితాలను బట్టి చూస్తే 2100 సంవత్సరం నాటికి జనాభా వృద్ధి రేటు 1.7 శాతానికి పడిపోయే అవకాశం ఉంది.2064 నాటికి ప్రపంచ జనాభా 970 కోట్లకు చేరుకుంటుందని అటుపై మరో 35యేళ్లకు 880 కోట్లు జనాభా మిగిలి ఉంటారని ఆ అధ్యయన సారాంశం. ఇలా ప్రతి 35-40 యేళ్లకు 90 కోట్ల మంది తగ్గితే జనాభా కోసం వెదుక్కోవాల్సి ఉంటుందని కొందరు పాశ్చాత్యులు లెక్కలు వేస్తున్నారు. ఒకపక్క పెరిగే జనాభాకు అవసరమైన ఆహార భద్రత కోసం హరిత, శ్వేత విప్లవాలంటూ సంస్కరణలు, ప్రయోగాల ద్వారా సత్ఫలితాల కోసం వెంపర్లాడుతున్నాం. ప్రకృతి వైపరీత్యాలు కరువు కాటకాలు, తుఫాన్లు, వరదలు కారణంగా జనాభా తగ్గే అవకాశం ఉందని ఒక అరచనా. అలాగే ఆహార కొరత కూడా ఉండొచ్చుననేది ఇతర అంశాల గణాంకాలు చెబుతున్నాయి. ఏదిఏమైనా సంతానోత్పత్తి రేటు తగ్గిపోతుందన్న అంచనాలు బహు ఆందోళనలకు దారితీస్తున్నాయి. రష్యా వంటి దేశాలు కూడా ఈ అధ్యయనాలపై ఆందోళన చెందుతున్నాయి. ఇదంతా దేశానికొచ్చిన ప్రమాదమే తప్ప ఏఒక్క దేశానికో సంబంధించింది కాదని నిర్ధారణ అయింది. కాబట్టే ఈ నేపథ్యంలో రష్యా దేశం జనాభా తగ్గుదలను అరికట్టేందుకు, జనన శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలుచేపట్టింది. ప్రపంచంలోనే తొలిసారిగా 'మినిస్ట్రీ ఆఫ్ సెక్స్' అనే ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయనుంది. ఎక్కువ మంది పిల్లల్ని కనమంటూ ప్రోత్సాహకాలుఅందచేస్తోంది. జపాన్, ఇటలీ,జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాలలో తక్కువ జనన నిరోధరేటు కారణంగా యువతపెరుగుదల తగ్గిపోయింది. వృద్ధులకు సహాయపడే వారిసంఖ్య కూడా తగ్గిపోతుందనే వాదన ఉంది. కాలుష్య, పర్యావరణ, వాతావరణ మార్పులు కూడా ఎక్కువ మంది పిల్లల్ని కనే పరిస్థితి లేకుండా మహిళలకు ఆటంకం కలిగిస్తున్నాయి. దీనికి తోడు వివాహాలు ఆలస్యమవడం వంటి కారణాలు కూడా సంతానోత్పత్తికి అవరోధాలుగా ఉన్నాయి. జనాభా సంక్షోభం ఎదుర్కొనే దేశాల విషయానికొస్తే పిల్లల పెంపకానికి మద్దతు లేక దాని ప్రభావం జనాభా అభివృద్ధి మీద పడుతోంది. జనాభారేటు తక్కువవుతుందన్న హెచ్చరికలున్న దేశాలలో జనాభా అభివృద్ధి అవశ్యకతనుతెలియ చెప్పడమే కాకుండా ఆర్థిక ప్రోత్సాహకాలు వంటివి కూడా ఇవ్వడం అవసరం. అభివృద్ధి చెందిన దేశాలు సైతం ఇప్పుడు ప్రోత్సాహకాలు ఇచ్చే దిశగా యోచిస్తున్నాయి. జనాభా పెరుగుదలలో ఆర్థికాభివృద్ధి ముడిపడి ఉంటుందన్నది ఒక భావన.అందుకే దేశ సమతుల అభివృద్ధి కోసం జనాభా పెంపుదల అవసరంగా గోచరిస్తోంది. సంప్రదాయ కుటుంబ వ్యవస్థలు,ఆర్థికపరిమితులు ఆదాయవ్యత్యాసాలు ప్రస్ఫుటంగా ఉన్న భారత దేశంలో ప్రతిజంట ముగ్గురు సంతానానికి కారకులవ్వాలన్న సూచన ఆమోదయోగ్యం కాకపోవచ్చు. ప్రభుత్వాలే ఆయా కుటుంబాలకు జీవన పర్యంతం ఏవేని ఆర్థిక ప్రోత్సాహకాలు కల్పించే అవకాశముంటేనే ఇలాంటి పిలుపులు విజయవంతమౌతాయేమో ప్రయోగాత్మకంగా చూడాలి.కానీ ప్రస్తుత తరుణంలో భారతీయ సమాజం ఇలాంటి పిలుపులకు పెద్దగా స్పందిస్తుందని అనుకోవడం అత్యాశే అవుతుంది.

వారసత్వంగా సంక్రమించినదానికంటే స్వయం కృషి ద్వారా సాధించుకొన్నదే మిన్న.



దావిన్సి

విజయాన్ని నిరంతరం నిలబెట్టుకోవడమే విజేతకు ఎదురయ్యే అసలైన సవాలు.



రవీంద్రనాథ్ ఠాగూర్

# ప్రజావాక్కు



### జాప్యానికి అందరూ బాధ్యులే!

**మాజీ** ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌పై ఉన్న కేసుల విచారణలోజాప్యానికి కారణాలు చెప్పమనిపన్నెండు సంవత్సరాల తర్వాత సుప్రీంకోర్టు సి.బి.ఐ.ని అడగడం విచిత్రంగా ఉంది!దేశంలో వివిధన్యాయస్థానాల్లో న్యాయమూర్తుల ఖాళీలు 5611 ఉన్నట్లు కేంద్ర న్యాయశాఖా మంత్రి కొద్ది రోజులక్రితం పార్లమెంట్‌కి తెలిపారు! నిజానికి ఈ ఖాళీల భర్తీ చేయడంలోనే అంతులేని జాప్యం జరుగుతుంది. మరిఇందుకు బాధ్యులుఎవరు? లేకుండా కేసుల విచారణ ఎలా ముందుకు సాగుతుంది? అలాగే విచారణ మధ్యలో న్యాయమూర్తి బదలీ అయినా,పదవీ విరమణ చేసినా ఆ కేసు విచారణ మొదటికి వస్తుంది? కొంతమంది జడ్జీలు కేసు విచారణకు వచ్చిన సందర్భంలో నాట్ బిఫోర్ మీ అంటూ విచారణ నుంచి తప్పుకుంటున్నారు! ఈ వెసులుబాటుకి విదేశాల్లో అవకాశంఉందా?అమెరికా వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో కేసు విచారణలో ఇంతటి జాప్యం ఉందనే వైనాన్ని ప్రభుత్వం,న్యాయస్థానం విచారించాలి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు,ఏలూరు జిల్లా

### అవినీతిని అరికట్టాలి

**ఇటీవల** ఉభయరాష్ట్రాల్లో కొన్నిలక్షల ప్రజలకు ఎన్నో విషయాల్లో సమస్యలు ఎదురవుతున్నాయి. అత్యంత ఉన్నత అధికార హోదా ఉన్న వ్యక్తులు చాపకింద నీరులా అవినీతి, అధికార దుర్వినియోగంచేస్తూ బయటపడుతున్నారు. రాజును బట్టి రాజ్యం అన్నారు పెద్దలు. ఆ హోదాకివిలువ, ప్రజలకురక్షణ అప్పుడేసాధ్యం. ఏప్రభుత్వమైన ప్రజల సంక్షేమానికి పెట్టిన పథకాలు అమలు బాధ్యత ప్రభుత్వానిదే. వాటిని సరిదిద్దేందుకు ఏదైనా సహేతుక చర్య తీసుకోవచ్చు. అప్పుడే ప్రజాస్వామ్యానికి పరమార్థం అవుతుంది.

-బొల్లోజు మేఘనాథ్, విశాఖపట్నం

### గల్ఫ్‌లో భారతీయుల ఇక్కట్లు

**పొట్టకూటి** కోసం, తన కుటుంబాన్ని పోషించుకోవడం కోసంఏజెంట్ల మాటలునమ్మి, సౌదీఅరేబియా, దుబాయ్, బహ్రెయిన్ తదితర గల్ఫ్ దేశాలకు వెళ్లి భారతీయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అక్కడి యజమాని ఏ మాత్రం మానవత్వం చూపకుండా భారతీయులు చేత వెట్టిచాకిరీ చేయించుకుంటున్న ఈ మధ్యన వార్తపత్రికల్లో ఎక్కువగా వార్తలు వస్తున్నాయి.

-డి. వెంకటరెడ్డి, బెంగళూరు

### రోడ్లపై దృష్టిపెట్టాలి

**అంతరాష్ట్ర** రహదారి అయిన రాయచూర్ రోడ్డుపై పూర్తి స్థాయిలో దృష్టిపెట్టాలి. చాలాచోట్ల రోడ్లు వేసినప్పటికీ అక్కడక్కడ బిటి రోడ్డు వేయకుండా వదిలివేశారు. ముఖ్యంగా పర్ధిపురం నుంచి మధ్యలో రోడ్డుకు మరమ్మత్తులు చేయాలి. పర్ధిపురంలో రోడ్డు అంతా గుంతలమయంగా ఉన్నది. అలాగే అయిజ వచ్చేవరకు పర్ధిపురం మధ్యలో మూడు చోట్ల రోడ్డు అంతా గుంతలమయంగా మారినది. పాలకులు ఈ రోడ్డుపై దృష్టి పెట్టి మరమ్మతులు చేయాలి.

-సాగర్, శాంతినగర్

### పెరుగుతున్న మోసాలు

**గ్రామాలలో** అమాయకులైన ప్రజలను కొంతమందిఆర్థిక మోసాలు చేస్తున్నారు. మాయ మాటలతో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని వేల రూపాయలు లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు.రాజకీయ నాయకుల అండదండ మాకు ఉంది అని పనులు చేస్తామని మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారు. ఫోన్ చేస్తే ఎత్తడం లేదు. ఇంటికి వెళితే నిత్యం ఇంటికి తాళం వేసి ఉంటుంది. తిరిగి తిరిగి సంబంధిత బాధితులు విసిగి వేసారిపోతున్నారు. అడిగితే దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారు.పోలీసుశాఖ వారు ఇట్టి వారిని గుర్తించి శిక్షించాలి. ఇట్టి సమస్యలపై పోలీస్ స్టేషన్‌లో అవగాహన చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలి. ఇట్టి విషయంలో వచ్చిన దరఖాస్తులను స్వీకరించి సంబంధిత బాధితుల కోసం న్యాయం చేయాలి.మోసపోయిన వారికి డబ్బులు ఇప్పించాలి. ఇట్టి వాటిపై ప్రత్యేక చట్టం చేయాలి.

-రాపాక రవీందర్, జనగాం

### స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే

**ఆంధ్రప్రదేశ్** గురించి దేశమంతా గొప్పగా చెప్పుకోవాలన్నా, ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారి అద్భుత విజయాలు సాధించాలన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోనే అది సాధ్యపడుతుంది. దేశంలో ఎక్కడికి వెళ్లినా గర్వంగా, తల ఎత్తుకునేలా వ్యవసాయరంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకురావాలి. విరివిగా పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలి. పారిశ్రామికీకరణకు ఊతమిచ్చే ఐటీని ప్రోత్సహించాలి. గ్రామాలలో అందమైన కొలను లాంటి చెరువులు పునరుద్ధరించి, రాష్ట్రమంతా మొక్కలు నాటి పచ్చదనం నింపాలి. గాలి కాలుష్యాన్ని తగ్గించాలి.

-ఎన్.జి.రంగారావు, నెల్లూరుజిల్లా

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# స్వచ్ఛంద సేవ ఉద్యమంలా సాగాలి

**స్వచ్ఛంద సేవ ప్రపంచవ్యాప్తంగా ఉద్యమంగా కొనసాగించటానికి ఐరాస కృషి చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా రెడ్‌క్రాస్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పలు స్వచ్ఛంద సంస్థలు ఎన్‌జివోలు సంస్థలను ప్రోత్సహిస్తు భాగస్వాములను చేస్తూ అన్ని దేశాల్లో స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేస్తూ ఐరాస పలు కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ప్రపంచంలో అంతర్యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు వరదలు భూకంపాలు వైరస్లు సంభవించినప్పుడు వలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమస్యల్లో చిక్కుకున్న వారిని ఆదుకుంటున్నారు. 1985 నుండి ఐరాస లక్షలాది మంది వలంటీర్లతో స్వచ్ఛందసేవను అందిస్తుంది. హెచ్ఐవి/ ఎయిడ్స్ అదుపు ఎయిడ్స్ వ్యతిరేక ప్రచారం భూకంపాలు సునామీ, వరదలు ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధాలు, ఘర్షణలు, కరోనా లాంటి మహమ్మారి సమయంలో స్వచ్ఛంద సేవకులు అక్కడికి చేరి బాధితులకు సేవలు అందిస్తున్నారు.**



నేదునూరి కనకయ్య

సేవ త్యాగానికి ప్రతీక,సమాజ మార్పుకు మార్గదర్శి మనిషికి సేవాభావం ఆత్మ సంతృప్తిని ఇస్తుంది. సమాజానికి సేవచేయాలని చాలా మంది చెపుతారు. కాని కొంతమంది మాత్రమే దానిని ఆచరిస్తారు. నేడు స్వచ్ఛందంగా సేవ చేసేవారు ప్రపంచంలో ఎక్కువగానే ఉన్నారు.ఎలాంటి ప్రతిఫలం లేకుండా లాభాన్ని ఆశించకుండా జగతిని జాతినికష్టాల్లో వున్న వారికి ఆపన్నహస్తం అందిస్తూ మేము ఉన్నాము అనే భరోసా భద్రతను అందిస్తూ వారి రక్షణ కొరకుకృషి చేస్తున్న వారు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. స్వచ్ఛంద సేవకులు చేసే సేవకు విలువకట్టలేం లాభాపేక్ష లేకుండా మానవీయ కోణంలో సేవచేస్తున్న వారికోసం వలంటీర్ల కోసం స్వచ్ఛంద సేవా ప్రాధాన్యత పట్ల అవగాహన చైతన్యం కలిగించి ప్రపంచ శాంతి అభివృద్ధికి మద్దతుగా వలంటీరిజాన్ని మెరుగుపర్చడం కోసం కష్టాల్లో వున్న వారికి ఎలాంటి లాభాపేక్ష లేకుండా వారిని రక్షించేందుకు ముందుకు వస్తున్న సేవలను గుర్తించడం కోసం మానవీయత దృక్పథంతో స్వచ్ఛంద సేవలను విస్తృత పరిచి ప్రపంచ ప్రజలను మోటివేట్ చేయాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్య సమితి 5 డిసెంబర్ నాడు "అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం" (ఇంటర్ నేషనల్ వలంటీర్స్ డే) ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో నిర్వహిస్తుంది. స్వచ్ఛంద సేవ ప్రపంచవ్యాప్తంగా ఉద్యమంగా కొనసాగించటానికి ఐరాస కృషి చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా రెడ్‌క్రాస్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పలు స్వచ్ఛంధ సంస్థలు ఎన్‌జివోలు సంస్థలను ప్రోత్సహిస్తు భాగస్వాములను చేస్తూ అన్ని దేశాల్లో స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేస్తూ ఐరాస పలు కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ప్రపంచంలో అంతర్యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు వరదలు భూకంపాలు వైరస్లు సంభవించినప్పుడు వలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమస్యల్లో చిక్కుకున్న వారిని ఆదుకుంటున్నారు. 1985 నుండి ఐరాస లక్షలాది మంది వలంటీర్లతో స్వచ్ఛందసేవను అందిస్తుంది. హెచ్ఐవి/ ఎయిడ్స్ అదుపు ఎయిడ్స్ వ్యతిరేక ప్రచారం భూకంపాలు సునామీ, వరదలు ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధాలు, ఘర్షణలు, కరోనా లాంటి మహమ్మారి సమయంలో స్వచ్ఛంద సేవకులు అక్కడికి చేరి బాధితులకు సేవలు అందిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి 130 దేశాలలో 86 ఫీల్డ్ యూనిట్లలో ఐరాస వలంటీర్స్ సంఘం ఏర్పడింది. ఐరాస గుర్తించిన 7700 మంది వలంటీర్లు ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ఏమి జరిగినా అక్కడకు చేరి సేవలు అందిస్తున్నారు. వీరిలో 80 శాతం మంది అభివృధి చెందిన దేశాల నుండి సేవలు అందిస్తున్నారు. మిగతావారు సమస్యలు ఎదుర్కొంటున్న




దేశాలకు చెందిన వారు ఉన్నారు. 2000సం॥ నుండిఐరాస ఆన్లైన్ వలంటీర్స్ విభాగం అందుబాటులోకి వచ్చింది. ఈ విభాగం ఫ్రెంచ్ స్పానిష్, ఇంగ్లీష్ భాషల్లో "ఆన్లైన్ సేవలు "అందించే వలంటీర్స్ పని చెస్తున్నారు.2014లో16.134 సందర్భాలలో వలంటీర్లు విశేష సేవలు అందించారు. వలంటీర్స్ స్వచ్ఛందంగా ప్రపంచ వ్యాప్తంగా సామాజిక ఆర్థిక అభివృధి కార్యక్రమాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రపంచంలో ఉన్న పేదరికం నిరక్షరాస్యత, ఆర్థిక అసమానతలు సామాజిక అసమానతలను స్త్రీ పురుష వివక్ష ఆకలి చావులు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన లింగ వివక్ష ఉమెన్ ట్రాఫికింగ్, బానిసత్వ నిర్మూలన పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ ప్రకృతి వైపరీత్యాలనుండి ప్రజలను రక్షించడం. వైద్య, ఆరోగ్య సేవలు అందించడం జాతీయ అంతర్జాతీయ ఉపద్రవాల నుండి ప్రజలను ఆదుకోవడం పునరావాస సౌకర్యాల ఏర్పాటులో వలంటీర్స్ గణనీయమైన సేవలు అందిస్తున్నారు. వలంటీర్లు స్వచ్ఛంద సేవా ద్వారా ప్రభుత్వాలు అమలుచేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలలో ప్రజలను భాగస్వాములను చేసి ప్రభుత్వ పతకాల ఫలితాలు ప్రజలకు చేరవేయడంలో వారధిగా "సమన్వయ కర్తలు' గా పనిచేస్తూ సామాజిక ఆర్థిక మార్పుకు కృషిచేస్తున్నారు. సమాజ అభివృద్ధిలో ప్రజలను స్వచ్ఛందంగా పాల్గొనేవిధంగా మోటివేట్ చేయడం. మానవ వనరుల వికాసం నైపుణ్యాభివృద్ధి సాంకేతిక వృద్ధి సమాచార విస్తరణ, మెరుగైన ఆరోగ్య వ్యవస్థ కొరకు స్వచ్ఛంద సేవకులు విశేష కృషిచేస్తున్నారు. ప్రపంచాన్ని వేధిస్తున్న 8 సమస్యలను మిల్లినియమ్ డెవలప్మెంట్ గోల్స్ సాధించడంలో వలంటీర్స్ పాత్రగుర్తించింది. హెచ్ఐవి/ ఎయిడ్స్ వ్యాప్తి అడ్డుకోవడం ,సంపూర్ణ అక్షరాస్యత సాధించడం ప్రాథమిక విద్య అభివృద్ధి, మొదలగు సమస్యల పరిష్కారానికి వలంటీర్లు చేస్తున్న కృషి అనన్య సామాన్యమైంది. యూరప్‌లో వలసలు,పేదరికం మౌలిక వసతుల కొరత వున్నప్రాంతాల్లో వలంటీర్స్ సేవలు ఎంతో అవసరం. వలెంటరుగా పని చేస్తూ ఎంతో మందికి స్ఫూర్తి కలిగించడం సమాజ సేవలో ఇతరులను భాగస్వాములను చేయడం ఈ ఏడాది ఐక్య రాజ్యసమితి అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా దినోత్సవం లక్ష్యం" గ్లోబల్ ఆఫ్ లాస్ గివ్ వలంటీర్స్ ఏ హ్యాండ్" అందుకే స్వచ్ఛంధ సేవకు చేయూతనిద్దాం.బాధితులకు బాసటగా నిలుదాం. సోషల్ వర్క్‌ను పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి. కేంద్ర రాష్ట్రస్థానిక ప్రభుత్వాలు,పాఠశాల కళాశాల స్థాయిలో స్వచ్ఛంద సేవా గుణం విద్యార్థుల్లో పెంపొందించడం కోసం విద్యార్థులను సోషల్ వర్క్ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలోభాగస్వాములను చేసే పాఠ్యాంశాలను ప్రవేశ పెట్టాలి. ప్రభుత్వం పౌరసమాజం, స్వచ్ఛంద సంస్థలు మహిళా యువజన సంఘాలు వ్యాపార వర్తక సంఘాలు స్వచ్ఛంధ సేవాను ఒక ఉద్యమంగా కొనసాగించాలి. విశ్వమానవ సౌభ్రాతృత్వం తో మానవాభివృద్ధికై జరిగే కృషిలో స్వచ్ఛంద సేవా వాలంటీర్స్ క్రియాశీలక పాత్ర పోషించి సమాజానికి దశ దిశ నిర్దేశకులుగా నిలువాలని ఆశిద్దాం.యువత రాజకీయ రంగంలో భాగస్వాములై మెరుగైన సమాజనిర్మాణానికి ఉద్యమిస్తారని ఆశిద్దాం. ●

# రాష్ట్రంలో మరిన్ని మహిళా జైళ్లు అవసరం

ముచ్కుర్ సుమన్ గౌడ్

సాధించుకున్న రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర రక్షణ వ్యవస్థలో,నేరాలను అదుపు చేసే సంస్కరణలుచేసి నేరస్తులను సక్రమంగామార్చే వ్యవస్థలో పోలీస్ శాఖతోపాటు జైళ్లశాఖ కూడా ముఖ్యమైన శాఖ. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొనినేరాలను అదుపు చేస్తూ శిక్షపడిన వారిని సంస్కరణ చేస్తూ రాష్ట్రాన్ని సురక్షితంగా ఉంచేలా భవిష్యత్తు చర్యలు అవసరం. కాబట్టి ఉమ్మడి రాష్ట్రంలో జైళ్లశాఖలో అనేక ఇబ్బందులుఎదుర్కొన్న స్వరాష్ట్రంలో ఇంకా సమస్యలు కొన్ని తీరడంలేదు. జనాభాకి తగ్గట్టుగా రాష్ట్రంలో జైళ్లు అభివృద్ధి అవసరం కాబట్టి మహిళలకు ప్రత్యేక జైలు హైదరాబాద్ నగరంలో మాత్రమే ఉంది. తర్వాత వరంగల్ జైలు కూల్చివేసిన తర్వాత అనేక ఇబ్బందులు ఏర్పడినవి. సిబ్బందికి మహిళా ఖైదీలను వరంగల్ నుండి హైదరాబాద్‌కుతరలించడంతో స్పెషల్ మహిళా జైలులో ఖైదీలసంఖ్య ఎక్కువ పెరిగింది. జైళ్ల శాఖ అధికారులు నర్సంపేటలో సబ్‌జైలుని మహిళలకి కేటాయించడం జరిగింది. కానీ వరంగల్ జైలు కూల్చివేసిన నష్టాన్ని అది భర్తీ చేయలేకపోతుంది. హైదరాబాద్ రేంజ్‌లో ప్రత్యేక మహిళా జైలు ఉంది. హైదరాబాద్ చుట్టుపక్కల జిల్లాల వారికి ఉద్యోగులకు సిబ్బందికి ఖైదీలకు సౌకర్యంగా ఉంది. కానీ వరంగల్ రేంజ్‌లో ప్రత్యేక మహిళా జైలు లేకపోవడంతో ఉమ్మడి నిజామాబాద్ అదిలాబాద్, కరీంనగర్ వంటి జిల్లాలో ఉన్నసిబ్బందికి, ఖైదీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. కాబట్టి నర్సంపేటలో మహిళల కోసం సబ్ జైల్ ఏర్పాటు చేసినా అది రాష్ట్రబార్డర్‌లో ఉన్నది. సిబ్బందికి శిక్ష పడిన ఖైదీలకు కూడా దూరమే. కాబట్టి కరీంనగర్‌లో లేదా నిజామాబాద్‌లో ప్రత్యేక మహిళా సెంట్రల్ జైలు ఏర్పాటు సిబ్బందికి, శిక్ష పడిన ఖైదీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. వరంగల్ రేంజ్ పరిధిలో గల కొన్ని సబ్ జైళ్లు మూసివేసినారు అందులో అన్ని సౌకర్యాలు బస్టాండ్ కి దగ్గరలో ఉన్నజైలు ఆర్మూర్ సబ్‌జైలు కాబట్టి నిజామాబాద్‌ని సెంట్రల్ జైలు చేసిన అది నిజామాబాద్ నగరానికి దూరంగా ఉండటంతో మహిళా సిబ్బందిని కేటాయించిన ఇప్పటివరకు జైళ్ల శాఖ మహిళా ఉద్యోగులు అక్కడ విధులు నిర్వహించడం లేదు. అంటే నిజామాబాద్ సెంట్రల్ జైలు మహిళా సిబ్బందికి ఏమి ఉపయోగకరంగా లేదు. కాబట్టి నగరానికి దూరంగా ఉండటంతో అక్కడ మహిళ ఉద్యోగులు విధులు నిర్వహించడానికి ఇష్టపడటం లేదు. అక్కడ నియామకమైన సిబ్బంది అటాచ్మెంట్‌లతో ఇన్ని రోజులు వేరే జైల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఇన్ని రోజులు అక్కడ మహిళా ఖైదీలను మహిళ హోంగార్డులతోనే అక్కడమహిళా జైలు నడిపిస్తున్నారు. జైళ్ల శాఖకి సంబంధించిన మహిళలు ఒక్కరు కూడా నిజామాబాద్ సెంట్రల్ జైల్లో ఎవరు విధులు నిర్వహించడం లేదు. కాబట్టి ప్రభుత్వం జైళ్ల శాఖ అధికారులు ఆలోచన చేసి అన్ని వసతులు ఉన్నా నిజామాబాద్ సెంట్రల్ జైలు పరిధిలోగల ఆర్మూర్ సబ్ జైలు ని మహిళా ప్రత్యేక జైలుగా అభివృద్ధి చేయాలి. నిజామాబాద్ సెంట్రల్ జైలుని పూర్తిగా పురుషులకు కేటాయించి అర్మూర్ సబ్ జైలుని మహిళా జైలుగా ఏర్పాటు చేస్తే అన్ని విధాలుగా అభివృద్ధి అవుతుంది. ఆర్మూర్ మహిళా సబ్ జైలుగా ఏర్పాటు చేస్తే మూసేసిన సబ్ జైలుని కూడా తెరిచినట్లు అవుతుంది. భవిష్యత్తులో అభివృద్ధి కోసం జైళ్లశాఖ భూములను కాపాడుకోవాలి. ఇప్పటికే గతంలో ఎన్నో భూములను జైళ్ల శాఖ కోల్పోవాల్సి వచ్చింది. కాబట్టి నగరం మధ్యలో ఉన్న ఆర్మూర్ సబ్ జైలు స్థలంని కూడా వేరే శాఖలకి కేటాయించక ముందే జైలు శాఖ అధికారులు ప్రభుత్వంతో చర్చలు జరిపి మూసేసిన ఆర్మూర్ సబ్ జైలును తిరిగి ప్రారంభం చేయాలి. పోలీస్ శాఖలో ఎంతో కీలకంగా పనిచేసిన మహిళా ఉన్నతాధికారిని జైళ్ల శాఖకు డైరెక్టర్ జనరల్ అధికారిగా నియామకమైన నుండి జైళ్ల శాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తున్నారు. ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకొని సిబ్బంది, ఖైదీల సమస్యలను పరిష్కరించడంలో జైళ్లశాఖ అభివృద్ధిలో కీలకంగా మారుతున్న సందర్భంగా ఉన్నత అధికారిగా ఉన్నప్పుడే మహిళా సిబ్బందికి న్యాయం చేసేవిధంగా భవిష్యత్తు అభివృద్ధి దృష్టిలో ఉంచు కొని భవిష్యత్తులో తీసుకునే నిర్ణయాలు సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి. పోలీస్ నియామక బోర్డు ద్వారా జైళ్ల శాఖ సిబ్బందిని నియమిస్తున్నారు. అందరు మాదిరిగానే రాసే పోటీ పరీక్ష ఒక్కటే పరిగెత్తిన పరుగు ఒక్కటే. వేసుకున్న యూనిఫామ్ ఒక్కటే, కానీ పోలీసు సిబ్బందికి ఉండే ఆరోగ్య భద్రత జైళ్ల శాఖ సిబ్బందికి లేదు. ఏడాదికి ఒకసారి ఇచ్చే యూనిఫామ్ అలవెన్స్, పైసలు పోలీస్ సిబ్బందితో పోలిస్తే జైళ్ల శాఖ సిబ్బందికి చాలా తక్కువగా ఇస్తున్నారు. నియామకం ఒక్కటే కానీ నిబంధనలు వేరు. పేరుకే ప్రభుత్వ ఉద్యోగం కానీ ఆరోగ్య సమస్య వస్తే భద్రత లేని బ్రతుకులు వారివి కాబట్టి ప్రభుత్వం ఆలోచన చేసి జైళ్ల శాఖ ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కల్పించాలి. అన్ని శాఖ లకు ఇచ్చినట్లే యూనిఫామ్‌లు, అలవెన్స్ పెంచాలి. ●

# మనం తాగుతున్నది జలమా! గరళమా?

సిద్ధగోని సుదర్శన్

భూమిమీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. ఇది ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. ప్రకృతిలో ఉన్న సమస్త జీవులకు నీరు ప్రాణాధారం. తొలి జీవి పుట్టుక నీటితోనే జరిగింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతున్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోవడంతో అతి పెద్ద సమస్యగా రూపుదాల్చింది. దేశంలోని 80 శాతం జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షిగా బయటపెట్టారు. దిగ్భ్రాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళ్లు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశ జనాభాలో 80శాతానికి పైగా ప్రజలు భూమి నుండి నీటిని పొందుతున్నారు. భూగర్భ జలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్ శక్తి మంత్రిత్వ శాఖ చెబుతోంది. తాగు నీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయట పెట్టింది. ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతో ఉన్న భూగర్భ జలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భ జలాల్లోని విషంగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగు నీటికి ప్రధాన వనరులు చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గం లేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సివస్తోందని రాజ్యసభ వెల్లడించింది. ప్రభుత్వం జల్ జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019 లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024 నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి. కానీ, ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81కోట్ల కుటుంబాలకు కుళాయి నీటినిసరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా,అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీని కింద, వచ్చే 5 సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, కాబట్టి ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్రప్రభుత్వం పార్లమెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర



ప్రభుత్వం కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించింది.భారత దేశ వ్యాప్తంగా జనాభా తాగుతోన్న విషపూరిత మంచి నీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన ముఖ్య అంశాలివి. 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మియం లీటరుకు 0.003 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది.16 రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భజలాల్లో క్రోమియం లీటరుకు 0.05 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 18 రాష్ట్రాల్లోని 152 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో యురేనియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ సగటున 3 లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు. అయితే ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కనీసం 2 లీటర్ల నీరు తాగాలి. మీరు ప్రతిరోజూ 2 లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భ జలాల్లోని ఆర్సెనిక్, ఇనుము,సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మ వ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధికఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీవ్యవస్థకు సంబంధించిన వ్యాధులను సూచిస్తుంది.నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక మొత్తంలో క్రోమియం చిన్నప్రేగులలో వ్యాపించే హైపర్‌ప్లాసియాకు కారణమవుతుంది. ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. త్రాగే నీటిలో యురేనియం అధికంగా ఉండటం వల్ల కిడ్నీ వ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తం మీద విషపూరిత మంచినీళ్లు తాగుతూ దేశ జనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. ఫలితంగా అనారోగ్య భారత్ దిశగా పాలకులు దేశాన్ని తీసుకెళుతున్న పరిస్థితి నెలకొంది. అరవైశాతం దేశ జనాభా నీళ్ల లేక నానా యాతనలు పడుతున్నారని, ప్యూరిఫైడ్ వాటర్ అందక ఏటా దాదాపు రెండు లక్షలమంది చనిపోతున్నారని గతంలో నీతి ఆయోగ్ ఆవేదన వెలిబుచ్చింది. 2030 నాటికి ఇప్పుడు ఉన్న నీటికి రెండింతల డిమాండ్ అవసరమవుతుందని అంచనా వేసింది. 2030 నాటికి దేశ జనాభాలో 40శాతం మందికి గొంతు తడుపుకోవడానికి నీళ్లే దొరకని పరిస్థితి వస్తుందని కాంపోజిట్ వాటర్ మేనేజ్ మెంట్ ఇండెక్స్ (సీడబ్ల్యుఎంఐ) రిపోర్ట్ కూడా గతంలో వెల్లడించింది. మూడేళ్ల క్రితం నాటి నివేదిక ప్రకారం నీళ్లకు సంబంధించి దేశం డేంజర్ జోన్‌లోఉంది. ఈ క్రైసిస్ నుంచి బయటపడటానికి సర్కార్‌వెంటనే చర్యలు చేపట్టాలని కోరింది. యుద్ధ ప్రాతిపాదికన వాటర్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్‌ని పక్కాగా అమలు చేయాలని సూచించింది. మంచినీళ్లు దొరక్కపోవడంతో చాలామంది కలుషిత నీళ్లనే తమకు తెలిసిన పద్ధతిలో శుద్ధి చేసుకుని తాగుతున్నారు. దీంతో ప్రతిఏడాది రెండు లక్షల మంది కలుషిత నీళ్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అడుగంటిపోతున్న గ్రౌండ్ వాటర్‌ని సీడబ్ల్యుఎంఐ సీరియస్‌గా తీసుకుంది. గ్రౌండ్ వాటర్‌ని అదేవిధంగా వ్యవసాయానికి అవసరమైన నీళ్లను పెంచుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేసింది. ●

# కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలపై 9, 10 రాష్ట్ర వ్యాప్త నిరసనలు జయప్రదం చేద్దాం

## - సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్యయాదవ్ పిలుపు

కదిరి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

.ప్రభుత్వ వైఫల్యాలపై ఈ నెల 9, 10 మండల వ్యాప్తంగా నిరసనలు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆధాని గ్రూప్ కంపెనీల అవినీతి తప్పిదాల అశ్రిత పక్షపాత ధోరణిని ప్రోత్సహించడంలో కేంద్ర ప్రభుత్వ పాత్రపై దర్యాప్తు చేయాలని అందుకోసం సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు చేయాలని, మణిపూర్‌లో హింసాత్మక పరిస్థితులపై పార్లమెంట్‌లో చర్చించాలని, సాయుధ బలగాల ప్రత్యేక రక్షణ ఉపసంహరించు కోవాలన్నారు. అధిక ధరలు అరికట్టాలని, నిరుద్యోగాన్ని నిర్మూలించాలని డిమాండ్ చేస్తూ 10న డిమాండ్స్ డే పాటించాలని సిపిఐ జాతీయ సమితి పిలుపునిచ్చినట్లు తెలిపారు. అమెరికాలోని న్యూయార్క్ ఈస్టన్ డిస్టిక్ కోర్టులో అదానిపై అవినీతి క ఏసు నమోదు అయిందన్నారు. విద్యుత్ ఒప్పందాల కోసం అదానీ నాలుగు రాష్ట్రాలలో దాదాపు రూ.2100 కోట్ల ముడుపులు ఇచ్చినట్లు ఆరోపణలున్నాయన్నారు. అత్యధిక భాగం రూ. 1750 కోట్ల ఆంధ్రప్రదేశ్ గత ప్రభుత్వం హయాంలో ముడుపులు ముట్టచెప్పినట్లు తెలుస్తోందన్నారు. ఫలితంగా 25 సంవత్సంాల పాటు రాష్ట్ర ప్రజలపై రూ. 1.10 కోట్ల మేర విద్యుత్ చార్జల భారం పడుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో అదాని అవినీతి కుంభకో ణంపై సమగ్ర విచారణ జరపాలని, గత ప్రభుత్వ హయాంలో అదాని చేసుకున్న అన్ని ఒప్పందాలు రద్దు చెయ్యాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే తక్షణం అధాని అరెస్టు చేయాలని కోరారు. ఈ అవినీతి పర్వంలో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకో వా లని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మధునాయక్, పట్టణ కార్యదర్శి లియాకత్, ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసి డెంట్ మధునాయక్, ఆదెప్ప, ఈశ్వరయ్య, చౌడప్ప, ఎల్‌వి.రమణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదరఇశ వేమయ్య యాదవ్

# భక్తిశ్రద్ధలతో శ్రీచౌడేశ్వరిదేవి నవజ్యోతుల ఉత్సవం

యాడికి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని సంతమార్కెట్ శ్రీచౌడేశ్వరిదేవి ఆలయంలో కార్తీకమాసం ముగింపును పురస్కరించుకుని తొగటవీర క్షత్రియ సంఘం ఆధ్వర్యంలో నవజ్యోతుల ఉత్సవం మంగళవారం అర్ధరాత్రి నుండి భారీ ర్యాలీగా ఊరేగిస్తూ అమ్మవారికి సమర్పించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు భక్తిశ్రద్ధలతో జ్యోతులను తలపై పెట్టుకుని భక్తి గీతాల నడుమ నాట్యం చేసుకుంటూ దేవరకట్ట వద్ద నుండి మార్కండేయస్వామి ఆలయం సమీపంలో అగ్నిగుండంలో నవజ్యోతులతో ప్రవేశించారు. తిరిగి వైశ్యవీధి, మెయిన్‌బజార్‌లో వున్న పెద్దమ్మతల్లి ఆలయం వద్ద అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నాట్య ప్రదర్శన చేశారు. అనంతరం సంతమార్కెట్‌లో వున్న శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారి ఆలయంలో జ్యోతులను అమ్మవారికి సమర్పించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. శ్రీచౌడేశ్వరిదేవి అమ్మవారిని పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలు, వివిధ రకాల పుష్పాలతో అలంకరించారు. ఈ జ్యోతుల ఉత్సవంలో చాగంటి చౌడమ్మ అమ్మవారుగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవంలో నాయకులు బొంబాయి రమేష్‌నాయుడు, బాల రమేష్‌బాబు, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.



జ్యోతులను ఊరేగింపుగా తీసుకెళుతున్న దృశ్యం

# బిడి కార్మికులకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలి

## - ఏపి, బిడి సిగరెట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కన్వీనర్

కదిరి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

బిడి కార్మికులకు సంక్షేమ నిధి ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ బిడి వర్కర్స్ యూనియన్‌రాష్ట్ర కన్వీనర్ ఓబులు డిమాండ్ చేశారు. బుధవారం కదిరి పట్టణంలో బిడి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మిక శాఖ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ బిడి అండ్ సిగరెట్ కార్మిక సంఘం ఆధ్వర్యంలోధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నా కార్యక్రమానికి ఓబులు హాజరయ్యారు. ఈ సంరద్భంగా ఆయన మ ఆట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన బిడి కార్మికులకు సంబంధించిన సంక్షేమ చట్టాలను పునరుద్దరించాలని, బిడి నుంచి వసూలు చేసే జిఎస్‌టి నుంచి బిడి కార్మికులసంక్షేమం కోసం నిధుల కేటాయించాలని డిమాండ్ చేశారు. కదిరి పట్టణంలో ఐదువేల మందికిపైగా బిడి కార్మికులు ఉన్నారని, వీరిలో 99 శాతం ముస్లిం మైనార్టీలే ఉన్నారన్నారు. సంవత్సరాల తరబడి పనిచేస్తున్న కార్మికులకు శ్వాస కోస, టిబి, ఆస్తమా, నడుమునొప్పి, కంటి చూపు దెబ్బతినడం లాంటి అనారోగ్య సమస్యలతో ఇబ్బందిపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రప్రభుత్వం కదిరి పట్టణంలో బిడి కార్మికులకు ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసే ఈ శ్రామ్ కార్డులు బిడి తయారీ రంగంలో పని చేసే వారందరికీ బిడి కార్మికులుగా నమోదు చేయాలన్నారు. బిడి కార్మికుల పిల్లలకు కేంద్ర, ప్రభుత్వం అందించే స్కాలర్‌షిప్ మొత్తాన్ని పెంచాలన్నారు. ఇల్లు లేని బిడి కార్మికులకు పక్కా గృహాలు కట్టించి ఇవ్వాలని, 60 సంవత్సరాలు దాటిన బిడి కార్మికులకు 5వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కదిరి పట్టణంలో టిక్కో ఇళ్లకోసం డబ్బులు కట్టిన బిడి కార్మికులకు ఇప్పటి వరకు ఇల్లు ఇవ్వలేదని ఒకవైపు బ్యాంకుల నుంచి కంతులు కట్టాలని ఒత్తిడి తెస్తున్నారని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం టిట్కో ఇళ్లను కేటాయి ంచాలన్నారు. అనంతరం కార్మిక శాఖ అధికారి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు జిఎల్ నరసింహులు, జగన్‌మోహన్, మస్తక్, రామ్మోహన్, బాబ్జాన్, బిడి కార్మికులు మున్నీ, సుమియా, వహిదా, షబానా, రమీజా, అమ్మాజాన్‌లు పాల్గొన్నారు.



లేబర్ ఆఫీసు ఎదుట బిడి కార్మికుల ధర్నాలో పాల్గొన్న సిఐటియు రాష్ట నాయకులు ఓబులు

# ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీ ఎన్నిక

యాడికి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ఎంఆర్‌విఎస్ యాడికి మండల ఇన్‌చార్జ్ ఎంపి పుల్లయ్య ఆధ్వర్యంలో యాడికి మండల అధ్యక్షులు జి.నరసిం హులు, యాడికి మండల ఉపాధ్యక్షులు ఎన్.సూర్యుడు పర్యవేక్షణలో మండలంలోని వెంగన్నపల్లి, పుప్పాల, నగరూరు గ్రామాల్లో ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నూతన కమిటీని ఎన్నుకున్న దృశ్యం

# ఆహుతులన్ని అలరించిన సంగీత విభావరి

అనంతపురం ఓల్డ్ టౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త

ప్రముఖ గాయకుడు పద్మశ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు102వ జయంతి సందర్భంగా స్థానిక లలిత కళాపరిషత్ ప్రాంగణంలో నిర్వహించిన సంగీత విభావరి ఆహుతుల్ని ఎంతగానో ఆలరించింది. లలిత కళాపరిషత్ కార్యదర్శి అడ్వకేట్ పద్మజ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ మాజీ రిజిస్టర్ సుధాకర్ బాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత ఘంటసాల చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి మాట్లాడుతూ సినీ రంగంలో ఘంటసాల తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారని సినీ రంగానికి ఘంటసాల చేసిన సేవలు అమోఘం అని కొనియాడారు లలిత కళా పరిషత్ కార్యదర్శి పద్మజ మాట్లాడుతూ ఘంటసాల నూతన గాయని గాయకులకు మార్గదర్శిగా నిలిచారని ఆయనని వేసిన బాటలోని సినీ రంగా గాయకులు పయనిస్తున్నారని పేర్కొన్నారు. సంగీత కళాభిమానులు , కళాకారులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అనంతపురంకి చెందిన పలువురు గాయని గాయకులు ఆలపించిన ఘంటసాల పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో లలిత కళాపరిషత్ కార్యవర్గ సభ్యులు రాజకుల్లాయప్ప రామ గోవిందు వెంకటరామిరెడ్డి నారాయణస్వామి అస్లం భాష దయానంద్ కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.



# పిఎస్‌పి ప్రాజెక్ట్ కొరకు గ్రామాలను సందర్శించిన రెవెన్యూ అధికారులు



బాధితులను పరామర్శిస్తున్న బొంబాయి రమేష్‌నాయుడు, కాసా చంద్రమోహన్

యాడికి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని కుందనకోట, కమలపాడు గ్రామాల్లో ఏపిజెన్‌కో ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన పిఎస్‌పి ప్రాజెక్టను బుధవారం గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులు పరిశీలించారు. ఆయనతో పాటు తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డి, డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాసులు, గ్రామ రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పంచాయితీ జియో ట్యాగింగ్,సర్వే ఇంటీ పన్నులు వంద శాతం చేయాలి.

## రుద్రంపేట,కక్కలపల్లి,కాటీగానికాల్వ సచివాలయాలను తనిఖీచేసిన. ఎంపిడిఓ దివాకర్,కార్యదర్శి హిదయతుల్లా.

అనంతపురం రూరల్, డిసెంబర్04ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట, కక్కలపల్లి కాటీగానికాల్వ పంచాయితీల్లో జియో ట్యాగింగ్,ఇంటీ పన్నులు,అదే విధంగా స్వర్ణ పంచాయితీ సర్వే వంద శాతం పూర్తి చేయాలని సచివాలయ ఉద్యోగులకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి దివాకర్ తెలియజేశారు. రుద్రంపేట,కక్కలపల్లి,కాటీగినికాల్వ పంచాయితీ కార్యాల యంలోని సచివాలయల్లో బుధవారం ఆయన పంచాయితీ కార్యదర్శి హిదయతుల్లా తో కలసి జియో ట్యాగింగ్,స్వర్ణ పంచాయితీ వెబ్సైట్‌లో గ్రామ పంచాయితీలకు సంబందించిన ఇంటీ పన్నుల వివరాలు, పన్నేతరాలు ,మరియు గ్రామ పంచాయితీ ప్రోఫైల్‌కి సంబందించిన అన్ని వివరాలు నమోదుపై సచివాల ఉద్యోగులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రంపేట,కక్కలపల్లి,కాటీగానికాల్వల్లో జియో ట్యాగింగ్,ఇంటీ పన్నులు, స్వర్ణ పంచాయితీ సర్వేలు వంద శాతం పూర్తి చేయాలని వివరాలు నమోదులో ఎటువంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. అదే విధంగా సచివాలయ ఉద్యోగులు సకాలంలో విధులకు హాజరై ఎవరి పనులు వారు నిర్వహించుకోవాలన్నారు. అనంతరం సచివాలయ ఉద్యోగుల హాజరు పట్టీకను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్న ఎంపిడిఓ.

# ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి ఫ్రిడ్జ్ వితరణ

బుక్కరాయసముద్రం డిశంబర్ 4 ప్రబాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సుందర్‌నగర్ కు చెందిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యరాలు మనేరి కొండమ్మపరమేష్ బుదవారం 235 లీటర్ల సామర్థ్యం కలిగిన 23,000లు విలువ కలిగిన ఫ్రిడ్జను రోగుల పరిస్థితులను అర్థం చేసుకొని వ్యాక్సిన్ నిల్వ ఉంచుకోవడానికి ఇబ్బంది కరంగా ఉంటే బుదవారం వితరణ(డొనేషన్) చేశారు.ఈ సందర్భంగ ఫ్రిడ్జ్‌ను వితరణ చేసిన మనేరి కొండమ్మను ఆసుపత్రి వైద్యాదికారి స్వాతిలక్ష్మి,ఎంపీపీ దాసరి సునీత వారిని శాలవా పూలమాలతో సన్మానించారు.

# బదిలీపై వెళ్లిన పోలీసులకు సన్మానం



: బదిలీపై వెళ్తున్న వారిని సన్మానిస్తున్న దృశ్యం

నంబులపూలకుంట, డిసెంబర్ 4 ప్రభాతవార్త

స్థానిక పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పోలీసులు బదిలీపై వెళ్లడంతో వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్సై వలి బాషా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వగ్రామానికి సుదూర ప్రాంతం జిల్లా సరిహద్దు మండలం కావడంతో మొదట్లో ఎందుకు వచ్చామా అనే భావన ఉండేది కాలం జరిగే క ఒద్దీ ఈ మండలాన్ని వదిలిపోతున్నామా అనే బాధ ఉందని స్టేషన్ నుంచి బదిలీ అయిన కానిస్టేబుల్ తెలిపారు. విధి నిర్వాహణలో భాగంగా బదిలీ అనే ఉద్యోగికి సర్వసాధారణం కాబట్టి ఎక్కడికి వెళ్లినా మండలాన్ని మరిచిపోలేమని పలువురు కానిస్టేబుల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితులను పరామర్శించిన పలువురు నాయకులు

యాడికి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని వేములపాడు గ్రామంలో వైసిపి కార్యకర్తలపై సోమవారం టిడిపి కార్యకర్తలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నపుల్లారెడ్డి, పెద్దపుల్లారెడ్డిలను పలువురు వైకాపా నాయకులు పరామర్శించారు. మండల కన్వీనర్ బొంబాయి రమేష్‌నాయుడు, ఉపసర్పంచు కాసా చంద్రమోహన్, రామేశ్వర్‌రెడ్డి, సిపిఐ నాయకులు జూటూరు మహమ్మద్‌రఫీ, మల్లికార్జున, వెంకటరాముడుయాదవ్, ఓబిరెడ్డి, జిల్లా రైతు సంఘం అధ్యక్షులు చిన్నప్పయాదవ్, తదితరులు పరామర్శించారు.

# ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీల ఏర్పాటు



కార్యక్రమంలో పాల్గొన్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

తాడిపత్రిటౌన్, డిసెంబర్ 4 ప్రభాతవార్త

ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ పిలుపు మేరకు తాడిపత్రి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు తాడిపత్రి మండల ఇన్‌చార్జ్ రాజారత్నం తెలిపారు. ఈ సందర్భంగా రాజారత్నం ఆధ్వర్యంలో తాడిపత్రి మండలంలోని రావివెంకటాంపల్లి, పెద్దపొలమడ, కోమలి గ్రామాల్లో నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. దళితుల సమస్యలపై పోరాడేందుకు ఎంఆర్‌పిఎస్ కమిటీలు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని సిపిఐ వినతి

బుక్కరాయసముద్రం డిశంబర్ 4 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి 15.485 కోట్లరూపాయాలు ఈ 6 నెలల కాలంలో ప్రజల పైన భరం మోపి సామాన్య ప్రజల నడ్డివిరుస్తందని సిపిఐ జిల్లా సహాయక కార్యదర్శి పాలెం నారాయణస్వామి అన్నారు. బుదవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించి తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అథితు లుగ వారితోపాటు శింగనమల నియోజకవర్గం కార్యదర్శి టి,నారాయణ స్వామి,మండల కార్యదర్శి కె.మర్రిస్వామి,పాల్గొన్నారు.ఈ సందర్భంగ వారు మాట్లడుతూ విద్యుత్ చార్జీలు పెంచడం వల్ల పేద,మధ్య తరగతి, రైతన్నల పై భారం మోపడం అన్యాయం సామాన్యప్రజలకు దినసరి కూలీలు పెరగడంలేదు చాలీచాలని కూలిరేట్లతో జీవనం గడుపుతున్నారు,నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి,ప్రజలు బతకడం కష్టతరంగా మారింది, పెంచిన కరెంటు చార్జీలను వెంటనే తగ్గించాలన్నారు.ఈ కార్యక్ర మంలో వారితోపాటు సిపిఐ మండల కార్యదర్శి కె.మర్రిస్వామి ,సహాయ కార్యదర్శి శ్రీనివాసరావు,చిన్నతిరుపతయ్య ,రామాంజినేయులు, మండల కార్యవర్గ సభ్యులు నాగేంద్ర,సుభహన్,ఏవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్, వెంకటరాముడు,రాము తదితిరులు పాల్గొన్నారు.



పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సిపిఐ నాయకులు

# ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

నంబులవూలకుంట, డిసెంబర్ 4 ప్రభాతవార్త

అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా నంబుల పూల కుంట మండలంలోని భవిత కేంద్రంలో విభిన్న ప్రతిభావం తుల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విభిన్న ప్రతిభావంతుల దినోత్సవంను ఉద్దేశించి మండల విద్యాధికారులు గోపాల్ నాయక్, సుబ్బిరెడ్డి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శిరీష, రామాంజులు, మీదల్, ప్రాథమిక ఉపాధ్యాయులు రామమోహన్, ప్రత్యేక ఉపాధ్యాయులు కళావతి, శ్రీకాంత్, తల్లిదండ్రులు మాట్లాడుతూ.. వికలాంగం కలిగిన పిల్ల లను సాధారణ పిల్లతో సమానంగా చూడాలని వారిని గిఫ్టెడ్ చిల్డ్రన్‌గా భావి ంచి వారికి ప్రేమానురాగాలను పంచి విద్యకు ప్రోత్సహించాలని సూచించారు.




మాట్లాడుతున్న ఎంఇఓ గోపాల్‌నాయక్

# ఆటోను ఢీ కొన్న బొలెరో వాహనం

## - ఆటో డ్రైవర్‌తో పాటు ముగ్గురికి గాయాలు



ఆటో బోల్తాపడిన దృశ్యం



గాయపడిన ఆటో డ్రైవర్ శివకుమార్

పెద్దవడుగూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని కాశేపల్లి టోల్‌ప్లాజా సమీపంలోని ఆమోగ్ హోటల్ వద్ద బుధవారం తెల్లవారుజామున ఆటోను బొలెరో వాహనం ఢీ కొంది. ఈ సంఘటనలో ఆటో డ్రైవర్ శివకుమార్‌తో పాటు ఆటోలో ప్రయాణిస్తున్న ముగ్గురికి గాయాలయ్యాయి. వివరాలు ఇలా వున్నాయి. ఆటో వెళుతున్న సమయంలో వెనుకవైపు నుండి బొలెరో వాహనం ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ఆటోలో అనంతపురంకు చెందిన వారు బాటసుంకులమ్మ దేవాలయంకు వెళ్లి తిరిగి అనంతపురంకు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. జరిగిన సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సమస్యల పరిష్కారానికే గ్రీవెన్స్

## - బిజెపి ఇన్‌చార్జ్ హరీష్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న కూటమి నాయకులు

ముదిగుబ్బ, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండలంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించేందుకే గ్రీవెన్స్‌డే నిర్వహిస్తున్నట్లు బిజెపి ధర్మవరం ఇన్‌చార్జ్ హరీష్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం ప్రజాపరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌లో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎంపిపి ఆదినారాయణయాదవ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రజలు పలు సమస్యలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా హరీష్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆదేశాల మేరకు ఈ సభ నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి వాటిని పరిష్కారం దిశగా అక్కడే వున్న అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. గ్రామాల్లో నెలకొన్న భూతగాదాలు, మంచినీటి సమస్యలను తెలుసుకుని అక్కడికక్కడే సమస్యలు పరిష్కరించేలా మంత్రి ఆదేశించారని అధికారులకు తెలిపారు. మండలంలో రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు భూసమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కరణం ప్రభాకర్, బిజెపి కన్వీనర్ సోముల ప్రకాష్, పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జ్ మనోహర్, బాబి, ఇందుకూరు ఓబిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పరిశీలించారు - పరిష్కారం చూపారు

తాడివత్రిరూరల్, డిసెంబర్ 4 ప్రభాతవార్త


తాడిపత్రి ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కా రం కోసం ఆదేశించడమే కాకుండా పనుల పురోగతిపై ఎప్పటికప్పు డు ఆరా తీస్తున్నా రు. మంగళవారం రూరల్ పరిధిలోని జె.సి నాగలక్ష్మమ్మ కాలనీలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి పర్యటించిన నేపథ్యంలో కాలనీలో సమస్యలపై ఆరా తీస్తూ చెత్త ఎక్కడపడితే అక్కడ వేసి వుండడాన్ని గమనించి తక్షణమే చెత్తను తీసివేయించాలని ఆదేశించారు. ఎమ్మెల్యే జె.సి ఆదేశాలతో చెత్తను తొలగించి బ్లీచింగ్ చల్లించారు. ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు డ్రైనేజి, పైపులైన్ ఏర్పాటు సంబందించి అంచనాలు తయారు చేస్తున్నారు. ఎమ్మెల్యే పరిశీలించి సమస్యలకు పరిష్కారం చూపించడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సోమశేఖర్‌నాయుడు, కాలనీవాసులు పాల్గొన్నారు.



చెత్తను తరలిస్తున్న దృశ్యం

# వడ్డెర్ల మండల నూతన కమిటి ఎన్నిక.

## నూతన మండల అధ్యక్షులుగా దేరంగుల తిరుపాల్.



నూతన వడ్డెర్ల కమిటి అధ్యక్షుడుగా దేరింగుల తిరుపాల్.



నూతన వడ్డేర్ల కమిటి సభ్యులను ఎన్నుకున్న వడ్డెర సంఘం సభ్యులు.

నల్లచెరువు, డిసెంబర్ 04 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని స్థానిక గీతామందిరంలో బుధవారం డివిజన్ కమిటి ఆధ్వర్యంలో మండల నూతన కమిటి ఎన్నుకున్నారు. నూతన కమిటి మం డల అధ్యక్షులుగా దేరంగుల తిరుపాల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపా ధ్యక్షులుగా పి.వేమయ్యను ఎన్నుకున్నారు. దేరంగుల తిరుపాల్ మాట్లా డుతూ తన ఎన్నికకు సహకరించిన డివిజన్ కమిటికి, మండల సహోదరు లకు ధన్యవాదములు తెలిపారు. ఆయన మాట్లాడుతూ అందరికి అందుబా టులో ఉంటూ నాపై నమ్మకంతో నాకు ఈ పధవిని కట్టబెట్టినం దుకు వడ్డెర్ల సంక్షేమంకు కృషి చేస్తానని, ఎటువంటి సమస్యలున్నా వాటి సమస్య పరిష్కారంకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఉత్తన్న, డాక్టర్ శంకర్, మం డల ఉపాధ్యక్షులు వీరాంజి, వేమ య్య, వి.గంగ రాజు, పిటి ఆంజినే యులు, ఆనంద్, రామకృష్ణ, జే.రామా నుజులు, దొడ్డప్ప, జె.శంకర్, జె.వెంకటేశులు, శ్రీరాములు, ఎమ్మెస్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ సీజ్

పెద్దవడుగూరు, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండలంలో కాశేపల్లి టోల్‌ప్లాజా వద్ద అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఎస్ఐ ఆంజనేయులు బుధవారం స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌హెచ్ 44పై పామిడి పెన్నానది నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న సురేంద్ర అనే వ్యక్తిని కాశేపల్లి టోల్‌ప్లాజా వద్ద అరెస్ట్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



ఇసుక తరలిస్తున్న వ్యక్తిని హెచ్చరిస్తున్న ఎస్ఐ

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

ముదిగుబ్బ, డిసెంబర్ 4 ప్రభాతవార్త

పట్నం పోలీసుస్టేషన్ పరిదిలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ముదిగుబ్బ రూరల్ సిఐ శ్యాంరావ్ సీజ్ చేసినట్లు తెలిపారు. బుధవారం తనిఖీల్లో భాగంగా పట్నం ఎస్ ఐ రాజశేఖర్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా తరలిస్తున్న రెండు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



సీజ్ చేసిన రేషన్ బియ్యం చూపుతున్న రూరల్ సిఐ శ్యాంరావ్

06ATP27_06ATP27.qxd 04-12-2024 PM 10:48 Page 1



## వైభవంగా ప్రారంభమైన సుబ్రమణ్యేశ్వరస్వామి షష్టి ఉత్సవాలు

- 11 కేజీల తేనె, 5 రకాల ఫలాలతో స్వామివారికి విశేష అభిషేకం
- భక్తిశ్రద్ధలతో కొనసాగిన గణపతి, నవగ్రహ హోమాది పూజలు

ఉరవకొండ, డిసెంబర్ 4 ప్రభాతవార్త



స్వామివారి మూలవిరాట్‌కు 11 కేజీల తేనెతో అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం



ప్రత్యేకాలంకరణలో సుబ్రమణ్యేశ్వరస్వామి మూలవిరాట్

పట్టణంలోని ప్రసిద్ధ సుబ్రమణ్యేశ్వర స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ క్రోధినామ సంవత్సరం మార్గశిర శుద్ధ తదియ బుధవారం స్వామివారి షష్టి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కార్యనిర్వహణ అధికారి అంగదాల క్రిష్ణయ్య నేతృత్వంలో అర్చకులు వి.పి.దివాకర శర్మ, వి.పి.నాగరాజు శర్మ, పి.శివకుమారశర్మ, కార్యకర్తలు కె.రామారావు, డా॥కె.కె.ప్రసాద్ బృందం ఉదయం గురుప్రార్థన, సుప్రభాతసేవ, గణపతిపూజ, పుణ్యావాచనం, నాంది, పంచగవ్యప్రాశనము, ఋత్విక్‌వరణము, రక్షాబంధన, కలశస్థాపన కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్‌ను 11 కేజీల తేనె, 5 రకాల ఫలాలతో విశేష అభిషేకాలు నిర్వహించారు. ఉదయం సామూహిక కాలసర్ప దోషశాంతి, రాహు, కేతు, కుజగ్రహ పూజలు, కాత్యాయనీ ఆరాధన కార్యక్రమాలు జరిగాయి. సాయంత్రం అంకురార్పణ, ధ్వజారోహణము, సామూహిక కుంకుమార్చన కార్యక్రమాలు జరుగగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

## పంచాయతీ పబ్లిక్ పర్పస్ స్థలంలో హెచ్చరికల బోర్డు ఏర్పాటు

- ఆక్రమించి ఏర్పాటు చేసుకున్న షెడ్ తొలగింపునకు వారం గడువు

ఉరవకొండ, డిసెంబర్ 4 ప్రభాతవార్త

వార్త ప్రభావం




ఆక్రమణలోవున్న పబ్లిక్ పర్పస్ స్థలంలో హెచ్చరికల బోర్డు ఏర్పాటు చేసిన దృశ్యం

పట్టణంలోని షిరిడి సాయి నగర్‌లోగల మేజర్ గ్రామ పంచాయతీకు ప్రజా ప్రయోజనార్థం వదలబడిన ఖాళీ స్థలంలో ఎట్టకేలకు మేజర్ గ్రామ పంచాయతీ హెచ్చరికల బోర్డు ఏర్పాటు చేసింది. కాలనీలోని గ్రామ పంచాయతీకు సర్వే నంబర్ 566/ఏలో 19 సెంట్ల పబ్లిక్ పర్పస్ స్థలం కళ్ళముందరే అన్యాక్రాంతమవుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారని ఇదివరకే కొందరు స్థలం ఆక్రమించి రేకుల షెడ్డు నిర్మించుకోగా తాజాగా మిగిలిన స్థలాన్ని శుభ్రం చేయించిన వైనాన్ని వివరిస్తూ బుధవారం 'వార్త'లో "విలువైన స్థలం అన్యాక్రాంతమవుతున్నా పట్టించుకునేదెవరు..?!" అన్న శీర్షికన ప్రత్యేక కథనం వెలువడటంతో పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ స్పందించారు. సిబ్బందిని పురమాయించి అక్కడ హెచ్చరికల బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ ఎవరైనా స్థలాన్ని ఆక్రమిస్తే పంచాయతీరాజ్ చట్టం 1994 ప్రకారం శిక్షార్హులని అన్నారు. అదేక్రమంలో ఇదివరకే రేకుల షెడ్డు ఏర్పాటు చేసుకున్న వారిని వారం రోజుల గడువులోపు షెడ్ తొలగించాలని ఆదేశించడం జరిగిందన్నారు. వారు స్పందించకుంటే షెడ్ తొలగిస్తామని పేర్కొన్నారు. కాగా సదరు సర్వే నంబర్ 566/ఏలో పంచాయతీ పబ్లిక్ పర్పస్ స్థలం 19 సెంట్లు ఉండగా హెచ్చరికల బోర్డులో కేవలం 7 సెంట్లని పొందుపర్చడం విశేషం. ఈ విషయమై కార్యదర్శిను 'ప్రభాతవార్త' వివరణ కోరగా తమ రికార్డుల ప్రకారం 7 సెంట్లే ఉందని రికార్డులను మరోమారు పునః పరిశీలిస్తామని చెప్పుకొచ్చారు.

## గడువు ముగిసేలోగా పంటలకు బీమా చేయించుకోండి

- వాతావరణ బీమా, ఫసల్ బీమా అధికారులు
- లత్తవరం గ్రామంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం

ఉరవకొండ, డిసెంబర్ 4 ప్రభాతవార్త




పొలం పిలుస్తోంది కార్యక్రమంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏవో శుభకర్

గడువు ముగిసేలో గా బీమా ప్రీమియం చెల్లించి పంటలకు బీమా చేయించు కోవాలి దిగుబడి ఆధా రిత బీమా కంపెనీ రాష్ట్ర మేనేజర్ అరుణ్, జిల్లా మేనేజర్ మూర్తి, వాతావరణ ఆధారిత బీమా కంపెనీ ప్రతినిధి శ్రీనివాస్ సూచించారు. మండల పరిధిలోని లత్తవరం గ్రామంలో బుధవారం 'పొలం పిలుస్తోంది' కార్యక్రమం మండల వ్యవసాయా ధికారి శుభకర్ ఆధ్వర్యంలో జరుగగా వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫసల్ బీమా యోజన గడువు ఈనెల 15వ తేదీతో ముగుస్తుందని పప్పుశెనగ, జొన్నకు ప్రీమియం చెల్లించాలన్నారు. వాతావరణ ఆధారితబీమా గడువు31తో ముగుస్తుందని టమోటా, మామిడి పంటలకు ప్రీమియంచెల్లించి బీమాచేయించుకోవాలన్నారు. రైతులు రైతుసేవా కేంద్రాల్లో సంప్రదించి ప్రీమియం చెల్లించాలన్నారు. ఏవో శుభకర్ మాట్లాడుతూ పప్పుశెనగ పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌కే సిబ్బంది గోపాల్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌ఎం జాబేజ్ సస్పెన్షన్ ఉపసంహరించండి- యుటిఎఫ్

కొత్తచెరువు డిసెంబర్ 3 ప్రభాతవార్త



సస్పెన్షన్ ఎత్తివేయాలని ఏడి నాగరాజుకు వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

మడకశిర మండలం అమిదాల గొంది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి చేతన్‌ను, వరుసకు మేనమామ విరామ సమయంలో వచ్చి బాలుడుని అటవీ ప్రాంతంలోకి తీసుకెళ్లి అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటనకు పాఠశాల హెచ్‌ఎం జాబేజ్‌ను బాధితున్ని చేస్తూ సస్పెండ్ చేయడం తగదని ,అలాగే వ్యాయమ ఉపాధ్యాయురాలు ప్రసూన కి షోకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని యుటిఎఫ్ అధ్యక్షు ప్రధాన కార్యదర్శి లు హరి ప్రసాద్ రెడ్డి , కోనంకి చంద్రశేఖర్ ఆ సంఘ నాయకులు తీవ్రంగా ఖండించింది. హెచ్‌ఎం సస్పెన్షన్ వెంటనే ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఏడి నాగరాజుకి బుధవారం యుటిఎఫ్ సంఘ నాయకులు వినతి పత్రం సమర్పించారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరికలు..!

మడకశిర టౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త ,



వైసీపీ నాయకులను టిడిపిలోకి కండువకప్పి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మండల పరిధిలోని చీకొడుగేపల్లి గ్రామపంచాయతీకి చెందిన వైసీపీ పార్టీ నాయకులు వైసీపీ వీడి టీడీపీలో చేరారు. బుధవారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సమ క్షంలో సి,కొడుగేపల్లి తెలుగుదేశం పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వైసిపి పార్టీకి చెందిన నాయకులు మల్లికార్జున రెడ్డి .భాగ్యమ్మ .వార్డు మెంబర్ శ్రీనివాసులు. హనుమంతరావు . లింగప్ప . లకు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపిలోకి వచ్చినవారు మాట్లాడుతూ.. టీడీపీలో చేరే ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. బీసీ, మైనార్టీ, ఎస్సీ, ఎస్టీ అన్నివర్గాల పేద కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత చంద్రబాబుకు దక్కిందన్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, సిఎన్‌రెడ్డి, నాయకులు . కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

బత్తలపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండలంలో రెవెన్యూ ఈనెల 6 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ స్వర్ణలత తెలిపారు. బుధవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ మాట్లాడుతూ డిసెంబర్ 6 నుంచి డిసెంబర్ 20వ తేదీ వరకు మండల వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. 6వతేదీన గరిశనపల్లి, 10న దంపెట్ల,11న ఓబులాపురం 12న సంఘాల,13 అప్పరాచెరువు,17న బత్తలపల్లి, 18 ఈదుల ముష్టూరు,19న మాల్యవంతం,20న డి. చెర్లోపల్లి రెవెన్యూ గ్రామాలలోని సచివాలయాలలో గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కావున ఈ సదస్సులలో రైతులు తమ సమస్యలను అర్జీ రూపంలో తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రైతులు అర్జీతోపాటు ఆధార్,తమ మొబైల్ నెంబర్ ను తప్పనిసరిగా అందజేయాలన్నారు.

## ఇసుక ట్రిప్పర్లపై కేసు నమోదు

బత్తలపల్లి, డిసెంబర్ 4 ప్రభాతవార్త

చిత్రావతి నది నుంచి ఇసుకను అక్రమంగా తీసుకువెలుతున్న రెండు టిప్పర్లును స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసినట్లు బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్ తెలిపారు. బుధవారం అనంతపురానికి చెందిన వ్యక్తులు రెండు టిప్పర్లులో ఇసుకను తీసుకు వెలుతున్నట్లు ధర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్ కు సమాచారం రావడంతో బత్తలపల్లి పోలీసులకు సమాచారం అందించారు. బత్తలపల్లి ఎస్ఐ సోమశేఖర్, ఏఎస్ఐ సోమశేఖర్ మూర్తిలు సిబ్బందితో చిత్రావతి నది వైపు వెలుతుండగా గంటాపురం వద్ద ఎదురుపడిన రెండు ఇసుక టిప్పర్లును గుర్తించి పోలీస్ స్టేషన్కు తరలించినట్లు తెలిపారు. అక్రమంగా అధికారుల కళ్లుగప్పి ఇసుకను తీసుకువెళ్లితే వాహనాలను సీజ్ చేయడమేకాక కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు పట్టుబడిన వాహనాల విషయమై రెవెన్యూ అధికారులకు సమాచారం అందించి కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.

## నెట్‌వర్క్‌లేక తల్లడిల్లుతున్న జనం

అగళి, డిసెంబర్4 ప్రభాతవార్త

జియో ఫోన్లు కొనుగోలు చేయడంతోపాటు రిలయన్స్ సిమ్‌ను తీసుకుంటే అన్ని రకాలుగా ఉపయోగం ఉంటుందని ఆ సంస్థ వారు ఊదరగొట్టారు. ఇతరఫోన్ నెంబర్ల నుంచి జియోలోకి మారిన వారు నెట్‌వర్క్ సమస్యతో సతమతమవుతున్నారు. వందలాది రూపాయలు చెల్లించి ఫోన్ రీచార్జ్ చేసుకుంటారు కానీ నెట్ వర్క్ లేని పరిస్థితి. నెట్‌వర్క్ లేకపోవడంతో ఇతరులతో మాట్లాడటానికి మెసేజ్‌లు పంపడానికి కానీ వాట్సాప్ ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా పనిచేయకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యమైన సమాచారాన్ని తెలియజేయాలన్నా నెట్‌వర్క్ లేకపోవడంతో సమాచారాన్ని అందించక, తెలపలేక ఇబ్బందిపడుతున్నారు. మూడు నెలలకు సరిపడుఏప రీచార్జ్ చేసుకుంటే 700 వరకు చెల్లించాల్సి ఉంటుంది. టైం ఏమో గడుస్తోంది కానీ నెట్‌వర్క్ పని చేయకపోవడంతో వేలాది మంది వినియోగదారులు నష్టపోతున్నారు. అదే విధంగా బిఎస్‌ఎన్‌ఎల్ నెట్‌వర్క్ కూడా ఈ మధ్య పనిచేయకపోవడంతో వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఏది ఏమైనా సాంకేతికంగా అన్ని రంగాల్లో దూసుకుపోతున్నప్పుడు కూడా నెట్‌వర్క్ పని చేయడం లేదంటే అర్థం చేసుకోండి. ఆ నెట్‌వర్క్ వచ్చే విధంగా సాంకేతిక సమస్యను పరిష్కారం చేయవచ్చు కానీ అలా చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారు. వినియోగదారుల నుంచి భారీ ఎత్తున డబ్బులను గుంజుతున్నట్లు తెలుస్తోంది. నెట్‌వర్క్ సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించకుండా నెలల తరబడి నిర్లక్ష్యం చేయడం మూలంగా వేలాది మంది ఫోన్ వినియోగదారులు ఆర్థికంగా నష్టపోతున్నారు. అటు జియో, ఇటు బిఎస్ఎన్ఎల్ శాఖల వారు చొరవ తీసుకుని నెట్‌వర్క్ వచ్చే విధంగా చేయాలని వినియోగదారులు కోరుతున్నారు.

## ఆరోపణలు నిరూపిస్తే రాజీనామాకు సిద్ధం

-వైసిపి మండల కన్వీనర్ వాల్మీకి మోహన్

గుంతకల్లు, డిసెంబర్ 4 ప్రభాతవార్త



మీడియాతో మాట్లాడుతున్న ఎంపిపి మాధవి, మోహన్

తనపై వచ్చిన అవినీతి ఆరోపణలు నిరూపిస్తే తన భార్య ఎంపిపి పదవికి రాజీనామా చేయిస్తానని వైసిపి మండల కన్వీనర్ వాల్మీకి మోహన్ అన్నారు. బుధవారం ఎంపిపి కార్యాలయంలో భార్య ఎంపిపి మాధవితో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పనులు చేయకుండానే నిధులు మాయం చేశారన్న ఆరోపణలపై స్పందించారు. నిబంధనల ప్రకారమే పనులు చేసి బిల్లులు తీసుకున్నామన్నారు. చేసిన పనులకే ఇంకా 20 లక్షల బిల్లులు రావాల్సి వుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేరు వాడుకుని పైరవీలు చేస్తున్నారంటూ అసత్య ఆరోపణలు చేయడం మంచిదికాదన్నారు. తనకు ఎమ్మెల్యే దగ్గరి బంధువేనని తాను చేసిన బిల్లుల విషయమై ఆయనను కలవడం జరిగిందన్నారు. అవినీతి ఆరోపణలకు పాల్పడాల్సిన అవసరం తనకు లేదని ఎక్కడెక్కడ ఏ పనులు చేశామో నిరూపించడానికి సిద్ధమేనని ఆయన పేర్కొన్నారు.

## విద్యుత్‌చార్జీల పెంపుపై వైకాపా ధర్నా

గుత్తి, డిసెంబర్ 4 ప్రభాతవార్త



వైకాపా నాయకులు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యుత్‌చార్జీలు పెంపు రూపేనా ప్రజలపై వేలాది కోట్ల రూపాయల మేర భారం మోపిందని నిరసిస్తూ బుధవారం వైకాపా ఆధ్వర్యంలో స్థానిక ట్రాన్స్‌కో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచమని ప్రకటించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రస్తుతం ప్రజలపై దాదాపు 16 వేల కోట్ల రూపాయల భారం మోపారని ఆరోపించారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల కన్వీనర్లు హుస్సేన్‌పీరా, గోవర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, నాయకులు మల్లయ్యయాదవ్, మధుసూదన్‌రెడ్డి, రంగారెడ్డి, రమేష్‌రెడిడ, జీపు రమణ, రంగనాయకులు, రాము, బాబు, లక్ష్మిరెడ్డి, స్వామి, షఫీ, చంద్ర, రౌఫ్, తదితరులు పాల్గొన్నారు.

## రెండు వేర్వేరు కేసుల్లో ముగ్గురు దొంగలు అరెస్ట్

-9 మోటర్‌సైకిళ్లు, 10 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం

-వివరాలు వెల్లడించిన డిఎస్‌పి శ్రీనివాస్

గుంతకల్లు, డిసెంబర్ 4 పభాతవార్త



వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి శ్రీనివాస్

రెండు వేర్వేరు కేసుల్లో కసాపురం పోలీసులు బుధవారం ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 9 మోటర్ సైకిళ్లు, 10 తులాల బంగారు అభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్‌పి శ్రీనివాస్ తెలిపారు. కసాపురం పోలీసుస్టేషన్‌లో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. గుంతకల్లు పట్టణం ఉమామహేశ్వర్‌నగర్‌కు చెందిన బి.వంశీ, నెలగొండ గ్రామానికి చెందిన సుదికుంట హేమంత్ కుమార్‌లను పక్కీరప్పకాలనీ శివాలయం వద్ద అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 9 మోటర్‌సైకిళ్లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఆయా ప్రాంతాల్లో వారు బైకుల దొంగతనాలకు పాల్పడినట్లు గుర్తించడం జరిగింది. వీటి విలువ దాదాపు 5.50 లక్షలు వుంటుందని పేర్కొన్నారు. అలాగే ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న ఉమామహేశ్వర్‌నగర్‌కు చెందిన ఎస్.షెక్షావలిని డిఆర్ఎం కార్యాలయం వెళ్లే దారిలోని భవాని దేవాలయం వద్ద అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 10 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. తన తమ్ముడు మస్తాన్‌తో కలిసి షెక్షావలి తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేస్తూ చోరీలకు పాల్పడేవాడన్నారు. ప్రస్తుతం మస్తాన్ పరారీలో వున్నట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాల విలువ దాదాపు 7 లక్షల రూపాయలు వుంటుందన్నారు. ఈ కేసుల్లో ప్రతిభ కనబరిచిన ఎస్ఐ వెంకటస్వామితో పాటు హెడ్‌కానిస్టేబుల్ సుంకన్న, కానిస్టేబుళ్లు జాఫర్, కిషోర్‌కుమార్, రాఘవేంద్ర, నాగేశ్వరరావు, భూపతిలను డిఎస్‌పి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సమావేశంలో రూరల్ సిఐ ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

## గుడిబండ ఎస్ఐ గా రాజ్ కుళ్ళాయప్ప

గుడిబండ డిసెంబర్ 4 ప్రభాతవార్త:



ఎస్ఐ గా బాధ్యతలు స్వీకరిస్తున్న రాజ్ కుళ్ళాయప్ప

గుడిబండ సబ్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న మునిప్రతాప్ హిందూపురం రూరల్ స్టేషన్ కు బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో గుడిబండ ఎస్ఐ గా రాజ్ కుళ్ళాయప్ప పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అక్రమ మద్యం, మట్కా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై నిఘా పెట్టి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అలాగే శాంతిభద్రతల పరిరక్షణకు మండల ప్రజలు సహకరించాలని కోరారు.

## పంటల బీమాపై వ్యవసాయ సిబ్బందికి అవగాహన

గుత్తి, డిసెంబర్ 4 ప్రభాతవార్త



అవగాహన కల్పిస్తున్న అధికారులు

గుత్తి వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయంలో ప్రధానమంత్రి పసల్ బీమా యోజన, రబీ పంటల బీమా పథకంపై గుత్తి మండల వ్యవసాయ సిబ్బందికి బుధవారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడిఏ వెంకటరాముడు మాట్లాడుతూ వాతావరణ ఆధారిత బీమా పథకం కింద మామిడి, టమోట పంటలు, వేరుశనగ, పప్పుశనగ, మొక్కజొన్న, జొన్న, వరి, పంటలపై దిగుబడి ఆధారిత బీమా చేసుకోవడానికి డిసెంబర్ 15వతేదీ చివరి గడువు అన్నారు. బీమా చేసుకున్న రైతుకు భవిష్యత్తులో ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోతే బీమా అండగా వుంటుందని కౌలు రైతులతో సహా అందరూ రైతులు బీమా చేసుకోవాలన్నారు. మామడికి 1650 రూపాయలు, టమోటాకు 1600 రూపాయలు ఎకరాకు ప్రీమియం రైతు వంతు కామన్ సర్వీస్ సెంటర్లలో చెల్లించి రశీదు పొందాలని ఆయన తెలియచేశారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ముస్తాక్‌అహమ్మద్, అగ్రికల్చర్ ఇన్సూరెన్స్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ జిల్లా కో ఆర్డినేటర్ ఎన్.దాసు, హార్టికల్చర్ ఆఫీసర్ మిత్రవింద, ఎఐసి మండల మేనేజర్ సురేంద్ర,బాబు, వెంకటేష్,విఎఎలు,విహెచ్‌ఎలు,ఎంపిఇఒలు,ఇన్సూరెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా బలోపేతంపై దృష్టి పెట్టండి

-ఏరియా కో ఆర్డినేటర్ ఎస్ఆర్ నాగరాజు



ఆనిమేటర్ల సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

అమరాపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని గ్రామైక్య సంఘాల ఆనిమేటర్ల సమావేశాన్ని బుధవారం వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెలుగు ఏరియా కో ఆర్డినేటర్ ఎస్ఆర్ నాగరాజు, ఏపిఎం ముత్యాలప్ప, కెనరా బ్యాంకు అధికారులు మనోహరాచారి, హరీష్, నాగార్జున, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏరియా కో ఆర్డినేటర్ మాట్లాడుతూ మహిళా సంఘాల బలోపేతంపై దృష్టి సారించాలని ఆనిమేటర్లకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా శ్రీనిధి, ఉన్నతి, సిఐఎఫ్, ఎస్‌హెచ్‌జి గ్రేడింగ్, బ్యాంక్ లావాదేవీలు, తదితర కార్యక్రమాలపై దృష్టి సారించాలన్నారు. ముఖ్యంగా మహిళా సంఘాల ఇన్కమ్ ప్రొఫైల్, లక్షలోపు ఆదాయం కలిగిన మహిళా సంఘాల సభ్యుల వివరాలను గుర్తించి ఆర్థికంగా లబ్ధి పొందేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా బ్యాంకు అధికారి మనోహచారాని మాట్లాడుతూ బ్యాంకు లావాదేవీలు, రుణాల రికవరీ తదితర కార్యక్రమాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో వెలుగు సిసిలు భాస్కర్, వీరేష్, నాగరాజ్, గోపాల్‌కృష్ణ, అకౌంటెంట్ వరలక్ష్మి, ఆనిమేటర్లు పాల్గొన్నారు.

## ఆరోగ్యభారతిపై అవగాహన సదస్సు

అమరాపురం, డిసెంబర్ 4 ప్రభాతవార్త



మండలంలోని సరస్వతీ విద్యామందిరం కేంద్రంగా ఆరోగ్యభారతిపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిరక్షణపై మహిళలకు అవగాహన కల్పించారు. ఇందులో పాల్గొన్న డాక్టర్ మురళీకృష్ణ, ఆరోగ్యభారతి అఖిలభారతీయ సహకార్యదర్శి డాక్టర్ నాగేశ్వరరావు, ఆయుర్వేద ఎండి ఆరోగ్యభారతి అనంతపురం జిల్లా అధ్యక్షులు డాక్టర్ అనురాధ, మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొని ఆరోగ్యంపై వివిధ సూచనలు అందించారు. ఆరోగ్యంపై మెళకువలు, సూచనలు, సలహాలు తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో అమరాపురం నుండి 40 మంది గర్భవతులు చికిత్స పొందారు.

## మెప్మా పరిధిలో ఎస్ హెచ్ జి సభ్యుల సమగ్ర డేటా సేకరించండి

జె.విశ్వజ్యోతి మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్

పుట్టపర్తి టౌన్ డిసెంబర్ 4 ప్రభాతవార్త



ఆర్పీలకు అవగాహన కల్పిస్తున్న మెప్మా డైరెక్టర్

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ మెప్మా అధర్వంలో స్వయం సహాయక సంఘాల సభ్యుల సమగ్ర డేటా సేకరించాలని ఉమ్మడి జిల్లాల మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ జె. విశ్వ జ్యోతి పేర్కొన్నారు. బుధవారం పట్టణ మెప్మా కార్యాలయంలో సంఘాల ఆర్ పి ప్రతినిధులకు అవగాహన సదస్సు లో వివిధ అంశాలను డైరెక్టర్ వివరించారు. మొబైల్ యాప్ ద్వారా ఆర్పీలకు లాగిన్ ఇచ్చి పరిధిలోగల సంఘాల సభ్యుల డేటాను మెప్మా వెబ్ సైట్ నందు సమగ్ర సమాచారం పొందుపరచాలన్నారు. తద్వారా ప్రభుత్వ పథకాలను మరింత పటిష్టంగా పారదర్శకంగా అమలు చేయుటకు అవకాశం ఉంటుందన్నారు. గత నెలలోనే పూర్తి చేయాల్సిన డేటా పూర్తికానందున మరో 10 రోజులలో పూర్తి చేయాలని ఆర్పీలను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు ఎస్. భవాని, కాటమయ్య, డీఎంసీ శ్రీనివాసరెడ్డి, మెప్మా టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఎస్. రమాదేవి, కమ్యూనిటీ ఆర్గనైజర్లు దూద్ పీర్, వి. ధరణి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వమే మనకు శ్రీరామరక్ష

-4వవార్డు పులేరు రోడ్డులో టిడిపి మండల కన్వీనర్ సోమశేఖర్ సమక్షంలో సభ్యత్వ నమోదు

గోరంట్ల, డిసెంబర్ 4 పభాతవార్త



సభ్యత్వ నమోదులో టిడిపి నేతలు

పట్టణంలోని 4వవార్డు పరిధిలో గల పులేరు రోడ్డులో బుధవారం మండల టిడిపి కన్వీనర్ సోమశేఖర్ సమక్షంలో స్థానిక పార్టీ నాయకులు ఇంటింటా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమాలకు మండల కన్వీనర్ సోమశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా స్థానిక టిడిపి నాయకులు వాల్మీకి సోమశేఖర్, శ్రీదేవిల ఆధ్వర్యంలో పెద్దఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ప్రతి కుటుంబానికి శ్రీరామరక్షగా వుంటుందని ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గిరిధర్‌గౌడ్, డీలర్ అజంతుల్లా, బొబ్బిలి రాము, తిప్పరాసుపల్లి శీనానాయక్, హసేన్‌బాష, మునికుమార్, సుధాకర్, కృష్ణమూర్తి, గణేష్, రాము, తదితరులు పాల్గొన్నారు.

## పాలసముద్రం చెరువులో చేప పిల్లల పెంపకానికి 6న వేలంపాట

గోరంట్ల, డిసెంబర్ 4 ప్రభాతవార్త




మండలంలోని పాలసముద్రం చెరువులో చేప పిల్లల పెంపకానికి వేలంపాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ కార్యదర్శి శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 6వతేదీ ఉదయం 10.30 గంటలకు పాలసముద్రం పంచాయతీ కేంద్రంలోని సచివాలయంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఏడాది కాలానికి గాను స్థానిక సర్పంచు అధ్యక్షతన బహిరంగవేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. వేలంలో పాల్గొనే వారు ముందస్తుగా 50 వేలు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనాలని ఆయన తెలియచేశారు.

## ఘనంగా ఘంటసాల జయంతి వేడుకలు

గుత్తి, డిసెంబర్ 4 ప్రభాతవార్త



ఘంటసాల చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో బుధవారం బాల సుబ్రమణ్యం కల్చరల్, నాగార్జున ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ప్రముఖ గాయకుడు ఘంటసాల 102వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, సూర్యనారాయణరెడ్డి, విజయ భాస్కర్‌చౌదరి, విజయకుమార్, కాశీం, దస్తగిరి, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మాజీ సర్పంచ్ మృతి

బుక్కపట్నం, డిసెంబర్ 4 ప్రభాతవార్త

రైటర్ ఫోటో బుక్కపట్నం మండలం నార్సింపల్లి తండాకు చెందిన వైసీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ రామ్ బుజ్జి నాయక్ అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. ఈయన వైసీపీ హయాంలో సర్పంచ్గా పనిచేసి, చురుకైన నాయకుడిగా గుర్తింపు దక్కించుకున్నారు. మాజీ సర్పంచ్ మృతికి పలువురు వైసీపీ నాయకులు సంతాపం ప్రకటించారు

## ఎస్పిని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన ఏఆర్ డిఎస్పి

పుట్టపర్తి(కల్చరల్), డిసెంబర్ 04, ప్రభాతవార్త



ఎస్పికి పూలమొక్కను అందిస్తున్న ఏఆర్ డిఎస్పి శ్రీనివాసులు

పుట్టపర్తి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఆర్ విభాగం నందు నూతనంగా డిఎస్పీగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులు బుధవారం జిల్లా ఎస్పి వి.రత్నను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఎస్పి చాంబర్లో జిల్లా ఎస్పి వి.రత్న కలిసి పూల మొక్కను అందజేశారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఏఆర్ డి.ఎస్.పి విజయ్ కుమార్, వైజాగ్‌కు బదిలీ కావడంతో, అనంతపురంలోని పిటిసిలో విధులు నిర్వహిస్తున్న శ్రీనివాసులు శ్రీ సత్య సాయి జిల్లాకు బదిలీపై వచ్చారు. అలాగే గుడిబండ నూతన ఎస్ఐగా బాధ్యతలు చేపట్టిన రాజ కుల్లాయప్ప బుధవారం సాయంత్రం ఎస్పీ చాంబర్లో జిల్లా ఎస్పి వి.రత్నను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. చిత్తూరు ట్రాఫిక్ ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న రాజ కుల్లాయప్ప బదిలీపై శ్రీ సత్యసాయి జిల్లాకు వచ్చారు.

## బీసీ 'ఏ' కులాల్లో అత్యంత వెనుకబడిన 'డీ నోటిఫైడ్ ట్రైబ్స్'కు ప్రోత్సాహం

**- అర్హత కల్గిన వారు సంప్రదించాలన్న ఎంపీడీఓ బి.వి.రవికుమార్**

ఉరవకొండ, డిసెంబర్ 4 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ఎంపీడీఓ బి.వి.రవిప్రసాద్

కేంద్ర ప్రభుత్వం సోషల్ జస్టిస్ మంత్రిత్వశాఖ ప్రవేశ పెట్టిన సీడ్ పథకం (స్కీమ్ ఫర్ ఎకనామిక్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ డి-నోటిఫైడ్, నోమెడిక్ అండ్ సెమీ-నోమెడిక్ ట్రైబ్స్) ద్వారా బీసీ 'ఏ'లోని అత్యంత వెనుకబడిన కులాల వారికి 4 విభాగాల్లో లబ్దిచేకూర్చడం జరుగు తుందని ఈ మేరకు బీసీ సంక్షేమశాఖ ద్వారా ఉత్తర్వులు అందాయని అర్హత కల్గిన వారు రెండు రోజుల్లోపు ఎంపీడీఓ కార్యాలయం, సచివాలయా ల్లో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపీడీఓ బి.వి.రవి ప్రసాద్ తెలిపారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. డీ నోటిఫైడ్ ట్రైబ్స్ విద్యార్థులకు పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని హెల్త్ ఇన్సూరెన్స్ (పీఎంజేఏవై), ఇల్లు లేనివారి ఇల్లు మంజూరు పథకం (పీఎంఏవై/ఐఏవై), లైవ్లీ హుడ్ మిషన్ (ఎన్ఆర్ఎల్ఎం) ద్వారా బ్యాంకు ద్వారా రుణ సదుపాయం, ఆర్థిక సహాయం మంజూరు చేయడం జరుగుతుందన్నారు. డీ నోటిఫైడ్ ట్రైబ్స్‌లో బాలసంతు/బహురూపి, బందర, బుడబుక్కల, దాసరి, దొమ్మర, గండిరెడ్లవారు, జంగం,జోగి,కాటికాపల,కొర్చ, మోండివారు/బండ /మోండిబండ, పిచ్చిగుంట్ల/వంశరాజ్, పాముల, పర్ధి (నిర్షికారి), పంబల, దమ్మలి/దమ్మల/దమ్ముల/దమల/పెద్దమ్మవాండ్లు, దేవరవాండ్లు/ ఎల్లమ్మవాండ్లు /ముత్యాలమ్మవాండ్లు, వీరముష్టి/నెట్టికొటల/వీరభద్రీయ, గుడల, కంజన-భట్ట, కొప్మరె/రెడ్డిక, మోండిపెట్ట, నొక్కర్, పరికి ముగ్గుల, యేట, చొపెమరి, కైకాడి, జోష్నినందివాలాస్, మందుల, కనపులి, పాత్ర, రాజనాల/రాజనాలు, కసికాపడి/కసికపుడి కులాలు ఉన్నాయని ఎంపీడీఓ వివరించారు.

## చిత్రావతి వరదనీటిలో సాహసవీరులు

-60 గొర్రెలను కాపాడిన గోరంట్ల సిఐ శేఖర్ టీం..సిఐని సన్మానించిన రైతులు

గోరంట్ల, డిసెంబర్ 4 ప్రభాతవార్త



సిఐ శేఖర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మంగళవారం కురిసిన వర్షానికి పెద్ద ఎత్తున చిత్రావతి నది వర్షం నీటితో పరవళ్లు తొక్కు తూ ప్రవహించింది. ఆ సమీప ప్రాంతంలో గొర్రెలకాపరి తన గొర్రెల ను నది దాటించేందుకు ప్రయత్నించగా అందులో తన 100 గొర్రెల్లో 40 నది దాటగా మిగిలిన 60 గొర్రెలు నది మధ్యలో వున్న బండపై నిలిచిపోయాయి. దీంతో ఆందోళన చెందిన గొర్రెల కాపరి వెంటనే అతను డయల్ 100కు ఫోన్ చేయగా వెంటనే గోరంట్ల అప్‌గ్రేడ్ సిఐ శేఖర్, ఎస్ఐలు బాబు, శ్రీనివాసులు, సిబ్బంది వేణుగోపాల్‌రెడ్డి, రమేష్, వెంకటేష్, నరసింహులు గ్రామ ప్రజలతో కలిసి నది మధ్యలో వున్న 60 గొర్రెలను కాపాడి బయటకు తీసుకొచ్చారు. డయల్ 100 కాల్‌తో వెంటనే స్పందించిన పోలీసులను జిల్లా ఎస్పి రత్న అభినందించారు. గొర్రెల కాపరితో పాటు ప్రజలు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గో రక్షకుడు గోరంట్లకు రావడం అభినందనీయం

-సిఐ శేఖర్‌ను సన్మానించిన మంజుల ఉమెన్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ శ్రావణ్‌కమార్

గోరంట్ల, డిసెంబర్ 4 ప్రభాతవార్త



సిఐని సన్మానిస్తున్న శ్రావణ్

సనాతన ధర్మానికి హిందువులు గోవులకు అమ్మ లాంటి స్థానాన్ని ఇచ్చి గౌరవించే సాదు జంతువులను కటిక అంగళ్లకు తరలించ కుండా కాపాడుతూ మానవత్వం మూర్తీభ వించిన మనిషిగా గోవులను కాపాడుతు న్న గోరంట్ల సిఐ శేఖర్‌ను మంజుల ఉమెన్ చారిటబుల్ ట్రస్ట్, గోశాల ట్రస్ట్ సభ్యులు శ్రావణ్‌కుమార్, సంతోష్‌లు ఘనంగా సన్మానించారు. గోరంట్ల సిఐ శేఖర్ చేస్తున్న సేవలకు కృతజ్ఞతలు తెలుపుతూ సన్మానించి మొక్కలను జ్ఞాపికగా అందచేశారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ నోరులేని మూగజీవాలు అయిన ఆవులకు హిందువులు అమ్మ స్థానాన్ని ఇచ్చి గుర్తు చేసుకుని పూజించే వాటికి రక్షణ కల్పిస్తున్న మా ట్రస్ట్ తరుపున గోశాలను ఏర్పాటు చేశామని గోశాలకు కూడా సిఐ శేఖర్ నాలుగు లేగదూడలను అందించారన్నారు. ఇలాంటి మానవత్వం కలిగిన వారిని గౌరవించడం మన సాంప్రదాయమని వారు తెలియచేశారు.

## వైఎస్సార్‌సీపీకు మాజీ వార్డు సభ్యురాలు మాషాలిసీ రమీజ రాజీనామా

**- నమ్ముకుంటే పార్టీ నాయకత్వం పట్టించుకోవడంలేదని విమర్శ**

ఉరవకొండ, డిసెంబర్ 4 ప్రభాతవార్త



మేజర్ పంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు మాషాలిసీ రమీజ

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ మాజీ వార్డు సభ్యురాలు మాషాలిసీ రమీజ వైఎస్సార్‌సీపీకు రాజీనామా చేశారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ముస్లీం మైనార్టీ వర్గాలకు న్యాయం జరుగుతుందని పట్టణంలో షాదీఖానా పూర్తీ చేస్తారని, ముస్లీం మహిళలకు ఉపాధి, విద్య, రాజకీయాల్లో సముచిత స్థానం కల్పిస్తారని, కష్టనష్టాల్లో అండగా ఉంటారని నమ్మి వైఎస్సార్‌సీపీలోకి రావడం జరిగిందన్నారు. ఎన్నికల ముందు ముస్లీం మైనార్టీలను రెచ్చగొట్టి పనులు చేయించుకున్న నాయకత్వం పార్టీ కోసం అహర్నిషలు శ్రమించినా ఎలా ఉన్నారని కూడా పలుకరించపోవడం దారుణమన్నారు. ఇలాంటి అసమర్థ నాయకత్వాన్ని నమ్మి రాజకీయాల్లోకి రాకూడదని తెలుసుకొని వైఎస్సార్‌సీపీకు రాజీనామా చేసినట్లు తెలిపారు. రాజీనామా లేఖను పార్టీ అధ్యక్షులు వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి, ఇంచార్జ్ వై.విశ్వేశ్వరరెడ్డికు పంపినట్లు వివరించారు.

## సర్వీస్‌రూల్స్ పరిష్కరించి పదోన్నతులు చేపట్టాలి

**-బకాయిలు చెల్లించి మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలి**

**-మండల పర్యటనలో ఎస్‌టియు డిమాండ్**



మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

గోరంట్ల, డిసెంబర్ 4 ప్రభాతవార్త

గతంలో చెల్లించా ల్సిన పిఆర్‌సి, డిఏ, సంబంధిత సెలవులు బకాయిలు వెంటనే చెల్లించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాని అలాగే మధ్యంతర భృతి వెంటనే ప్రకటించాలని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. గోరంట్ల మండలంలోని గోరంట్ల బాలురు, బాలికల ఉన్నత పాఠశాల, రాజీవ్‌కాలనీ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, ఉర్దూ ప్రాథమిక పాఠశాల, ఉర్దూ ఉన్నత పాఠశాల, గోరంట్ల మెయిన్ ప్రాథమిక పాఠశాల, తదితర పాఠశాలల్లో ఉపాధ్యాయ సమస్యలను సేకరిస్తూ సభ్యత్వాలు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యా యులకు బోధనేతర పనులు అప్పగించరాదని సర్వీస్ రూల్స్ వెంటనే పరిష్కరించి పదోన్నతులు చేపట్టాలని 2003 డిఎస్‌సి ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని వర్తింపచేయాలని డిమాండ్ చేశారు. అపార్ వివరాల నమోదుకు గడువు మరింత పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దొడ్డ రవీంద్ర, జిల్లా ఆర్థిక కార్యదర్శి గోబ్రేనాయక్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయ్‌కుమార్, సాయిమహేష్, జిల్లా కౌన్సిలర్ శేషాద్రి, ప్రధానోపాధ్యాయులు చంద్రగోపాల్, సంఘాల నాయకులు నాగరాజు, చాంద్‌బాష, విద్యాసాగర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అరుణాచలేశ్వారాలయం తరహాలో బడే సోమప్ప ఆలయంలో పూజలు

- ముగిసిన ఆకాశ దిపోత్సవం, ప్రతి పౌర్ణమికు కొనసాగుతున్న గిరి ప్రదక్షణ

ఉరవకొండ, డిసెంబర్ 4 ప్రభాతవార్త



కొండలో వెలసిన బడే సోమప్ప స్వామి మూలవిరాట్

ఉరవకొండ కొండపై వెలసి న బడే సోమప్ప ఆలయంలో అరుణాచలేశ్వరస్వామి ఆలయం తరహాలో పూజలు కొనసాగుతున్నాయి. కార్తీక మాసంలో ప్రతిరోజూ నిర్వహించిన ఉరగాద్రి ఆకాశ దీపోత్సవం కార్యక్రమం అమావాస్య రోజుతో ముగి సింది. ప్రతి పౌర్ణమి రోజున గిరి ప్రదక్షణ కొనసాగుతుండగా విశేష స్పందన కనిపిస్తోంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు తరలివచ్చి గిరి ప్రదక్షణలో పాల్గొంటున్నారు. ఉరవకొండ కొండ మధ్యలో వెలసిన పురాతన జ్యోతిర్లింగమని భవిష్యత్తులో బడే సోమేశ్వరుని ఆలయం ప్రసిద్ధి చెందుతుందని భక్తులు నమ్ముతున్నారు.

## దాతల సహకారంతో అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానం

ఉరవకొండ, డిసెంబర్ 4 ప్రభాతవార్త



అయ్యప్పస్వామి ఆలయంలో అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో దాతల సహకారంతో అయ్య ప్ప మాలదారులకు అన్నదాన కార్యక్రమం (బిక్ష) కొనసాగుతోంది. బుధవారం జరిగిన అన్నదానానికి స్వామి వారి భక్తులు ఘటకారి వంశీకృష్ణ, తిప్పమ్మ, సాయిలత 5,116 రూపాయలు నగదును అందించగా లక్ష్మి మిల్క్ డైరీ కార్తిక్ 23 లీటర్ల పెరుగు అందించారని ఆలయ అన్నదాన సేవా సమితి బాధ్యులు, పంచాయతీరాజ్ మడకశిర డీఈఈ యం.వెంకటేసులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో అయ్యప్పస్వామి మూలవిరాట్‌కు ఉదయం అభిషేకాలు, పూజలు కొనసాగాయన్నారు.

## గుత్తిలో వివాహితకు కత్తిపోట్లు

గుత్తి, డిసెంబర్ 4 ప్రభాతవార్త



ఆసుపత్రిలో బాధితురాలు చికిత్స పొందుతున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని కమటంవీధిలో బుధవారం నజియా అనే వివాహితపై అదే ప్రాంతానికి చెందిన దాదా అనే వ్యక్తి కత్తితో దాడికి పాల్పడ్డాడు. వివరాలు ఇలా ఉన్నాయి. నజియా భర్త దాదా కలందర్ పూనాలో టైలర్‌గా పనిచేస్తున్నాడు. ఆమెకు ఇద్దరు సంతానం వున్నారు. ఈ నేపథ్యంలో నజియాకు అదే ప్రాంతంలో నివాసం వుంటే ట్యాంకర్ డ్రైవర్ దాదాతో పరిచయం ఏర్పడింది. ఆర్థిక లావాదేవీలు కొనసాగాయి. ఈ నేపథ్యంలో బుధవారం డబ్బు వ్యవహారంపై వారి ఇరువురి నడుమ వాగ్వాదం చోటు చేసుకుంది. ఆవేశంలో దాదాపు నజియాపై కత్తితో దాడికి పాల్పడ్డాడు. గాయపడిన ఆమెను చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించి తదుపరి అనంతపురం తరలించారు. ఈ సంఘటనపై అర్బన్ సిఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సజావుగా రైల్వే కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలు

గుత్తి, డిసెంబర్ 4న ప్రభాతవార్త



కార్మికులు ఓటు హక్కు వినియోగించుకుంటున్న దృశ్యం

దక్షిణమధ్య రైల్వే కార్మిక సంఘం గర్తింపుకై జరుగుతు న్న ఎన్నికలు బుధవారం డీజి ల్‌షెడ్ ప్రాంతంలో సజావుగా ప్రారం భమయ్యా యి. ప్రధానంగా మజ్దూర్ యూనియన్, రైల్వే సంఘ్‌ల మధ్య పోటీ నెలకొంది. కార్మికులు షెడ్డు పరిధిలో 1860 మంది ఓటర్లు వున్నారు వారి సౌకర్యార్థం మూడు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. రైల్వే ఇనిస్టిట్యూట్‌లో 563, కమ్యూనిటీహాల్‌లో 628, ఏడిఎన్ కార్యాలయంలో 669 మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఈ ఎన్నికల పోలింగ్ మూడు రోజుల పాటు కొనసాగనుంది. ఈ సందర్భంగా తొలిరోజు 12వ పోలింగ్‌బూత్‌లో 342, 13లో 355, అదేవిధంగా 14వ పోలింగ్ కేంద్రంలో 375 మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా జిఆర్‌పిఎఫ్, ఆర్‌పిఎఫ్, సివిల్ పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## అక్రమ మద్యం అమ్మకాల పేరుతో తనిఖీలు చేసిన ఎక్సైజ్ పోలీసులు

**- అవమాన భారంతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న మహిళ**

ధర్మవరం, డిసెంబర్ 4 ప్రభాతవార్త



ఎక్సైజ్ సిఐ చంద్రమణి



ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన మహిళ ఇన్‌సెట్‌లో మృతి చెందిన అంకే కుమారి (ఫైల్‌ఫోటో)

ధర్మవరం మండలంలో దారుణం జరిగింది. అనారోగ్యంతో కట్టుకున్న వాడు కాలంచేస్తే కడుపున పుట్టిన చిన్నారుల కోసం చిల్లర కొట్టు ప్రారంభించి చిన్నారులను పెంచుకుంటోంది ఆ మహిళ. చిల్లర కొట్టు వ్యాపారంతోపాటు మద్యం బాటిల్ విక్రయిస్తే కుటుంబ పోషణకు భారం లేకుండా ఉంటుందని మద్యం బాటిల్‌లను విక్రయిస్తూ పిల్లలను పోషించుకుంటూ వస్తోంది. అయితే గ్రామంలో బెల్టు షాపుల నిర్వాహకుల మధ్యఉన్న పోటీతత్వంతో అంకేకుమారి నిర్వహి స్తున్న విషయాన్ని పదే పదే ఎక్సైజ్ పోలీస్ అధికారులకు, ఇటు సివిల్‌పోలీసులకు సమాచా రం తెలుపుతూ ఇబ్బందులకు గురి చేసే వారు ప్రత్యర్థి బెల్ట్‌షాప్ నిర్వాహకులు. మంగళవారం సాయంత్రం చిల్లర కొట్టులో మందు బాటిళ్లు విక్రయిస్తోందని గ్రామానికి చెందిన కొందరు ఎక్సైజ్ పోలీసులకు ఫిర్యాదు చేసి ఎలాగైనా ఆమె మందు బాటిల్లు అమ్ముకుండా చర్యలు తీసుకోవా లని ఎక్సైజ్ అధికారులపై ఒత్తిడి తెచ్చారు. ఇక్కడ వరకు జరిగిన తంతు ఒకటైతే ఎక్సైజ్ సిఐ చంద్రమణికి రాబడిన సమాచారం మేరకు దర్శన మల గ్రామానికి వెళ్లి అంకె కుమారి నిర్వహిస్తున్న చిల్లర కొట్టు తనిఖీ చేయడమే కాకుండా తన వెంట తీసుకువెళ్లిన మహిళ సిబ్బందితో అంకె కుమారిపై భౌతికంగా దాడి చేయడంతోపాటు బయటకు ఈడ్చుకెళ్లి అంకె కుమారిని హింసించి, అసభ్యకర పదజాలంతో దూషించిన ఎక్సైజ్ మహిళ సీఐ చంద్రమణి గ్రామంలో తాము చెప్పిన వారే మందు విక్రయించాలని లేదంటే మీ అంతు చూస్తామంటూ అంకె కుమారిపై తమ ప్రతాపం చూపించారు. దీంతో కుమారి ఈ అవమాన భారం భరించలేక కన్న కొడుకు ఎదుటే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. పిల్లల పోషణకు ఒంటరి మహిళ పడుతున్న పాట్లను చూసి మానవీయ కోణంలో అండగా నిలవాల్సిన ఓ మహిళా పోలీసు అధికారులు విచక్షణా రహితంగా వ్యవహరించడమే కాకుండా ఆ ఒంటరి మహిళ చావుకు కారణమైందని గ్రామస్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తన కన్న కొడుకు కళ్లెదుటే ఉన్నా ఆత్మహత్య చేసుకుందంటే ఆమెకు జరిగిన అవమానం ఎలాంటిదో ఊహించుకో వచ్చంటున్నారు గ్రామస్తులు.

**జరిగిన వాస్తవం ఒకటైతే.. ఎక్సైజ్ అధికారుల వాదన మరొకటి..!**

ధర్మవరం మండలం దర్శనమలలో అంకె కుమారి గ్రామంలో చిల్లరబంకు పెట్టుకొని తన ఇద్దరి పిల్లలతో జీవనం కొనసాగిస్తోంది. అయితే కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామంలో మద్యం బాటిళ్లు అమ్ముకుని జీవనం కొనసాగిస్తోందని తమకు రాబడిన సమాచారం మేరకే ఆమె అంగడిలో తనికీ నిర్వహించామని ఎక్సైజ్ సిఐ చంద్రమణి తెలిపారు. ఆమె వద్ద తక్కువ మోతాదులో మందు బాటిళ్లు లభ్యం కావడంతో ఆమెకు వెంటనే నోటీసులు ఇచ్చి కేసు నమోదుచేయడం జరిగిందని ఎక్సైజ్‌సిఐ చంద్ర మణి మీడియాకు తెలిపారు. సాధారణ తనిఖీల్లో భాగంగా తమకు రాబడిన సమాచారం మేరకే తనిఖీలు నిర్వహించామని తాము తనిఖీలు నిర్వ హించిన సమయంలో అంకె కుమారి ఎటువంటి ఆందోళన లేకుండా మామూలుగానే ఉందని ఆమె వ్యక్తిగత కారణాల చేతనే ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని ఎక్సైజ్ సిఐ చంద్రమణి అన్నారు. అయితే గ్రామస్తులు, మృతురాలి కుటుంబ సభ్యులు మాత్రం అంకె కుమారితోపాటు దర్శనమల గ్రామంలో మరో ముగ్గురు మద్యం విక్రయిస్తు న్నా.. వారిని వదిలేసి కేవలం కుమారిని మాత్రమే టార్గెట్ చేసుకుని దాడులు నిర్వహించడంతోపాటు అంగట్లో ఉన్న కుమారిని బయటకు ఈడ్చికెళ్లి భౌతిక దాడులకు పాల్పడడం చాలా దారుణమని గ్రామస్తులు చెబుతున్నారు. ఒక మహిళ అయి ఉండి మరో ఒంటరి మహిళపై ఇలా విచక్షణ రహితంగా వ్యవహరించి అవమాన పరచడం చాలా దారుణమని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే ఎక్సైజ్ పోలీసులు తరచూ అక్రమ మద్యం అమ్మకం పేరుతో గతంలో చాలా సార్లు 3 వేలు నాలుగు వేలు డబ్బులు తీసుకొని వెళ్తున్నారని, నిన్నటిరోజు సాయంత్రం సిఐ చంద్రమణి గ్రామానికి వచ్చి కుమారిని చిత్రహింసలకు గురి చేయడంతో ఉరివేసుకుని మృతి చెందినట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఇదే దర్శనమల గ్రామంలో మరో ముగ్గురు బెల్ట్‌షాపులు నిర్వహిస్తూ మందు విక్రయిస్తున్నా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. కుమారి మృతితో ఆమె ఇద్దరు పిల్లలను ఎవరు పోషిస్తారు, తల్లిదండ్రులిద్దరు చనిపోవడంతో ఆ ఇద్దరు చిన్నారులు అనాథలుగా మారారంటూ గ్రామస్తులు కంటతడిపెడుతున్నారు.

## మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి

**ఉరవకొండ యుపిఎస్ ఎస్ఐ పి.జనార్ధన నాయుడు**

ఉరవకొండ, డిసెంబర్ 4 ప్రభాతవార్త



పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహంలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ జనార్ధన నాయుడు

మాదకద్రవ్యాల అలవాటు జీవితా లను నాశనం చేస్తుందని వాటికి దూరంగా ఉండా లని ఉరవకొండ యుపిఎస్ ఎస్సై పి.జనార్ధన నాయు డు అన్నారు. బుధవారం రాత్రి పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించి వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, లాటరీలు తగిలాయి డిపాజిట్లు కట్టాలని ఎవరైనా ఫోన్ చేసి డబ్బులు అడిగితే నమ్మి మోసపోవద్దని సూచించారు. ఏ సమస్యకైనా ఆత్మహత్య పరిష్కారం కాదని ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలన్నారు. తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న నమ్మకానికి అనుగుణంగా నడుచుకుని ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని బాగా చదువుకొని రాణించాలన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని అతివేగం అత్యంత ప్రమాదకరమని సూచించారు.

## మనిషిని మనిషిగా చూడలేరని ఆవేదన

మా గ్రామానికి రండి కురాకులపల్లి దళితులు.




ఆర్డీఓకి వినతిపత్రం అందిస్తున్న జేఏసి చెలిమప్ప.

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 04 ప్రభాతవార్త:

తరాలు మారిన దళితుల తమ రాతలు మారడం లేదని కాలం మారిన కాలానుగుణంగా మనిషిని మనిషిగా చూడలేని దుర్భర పరిస్థితి ఇప్పటికి గ్రామాలలో చూస్తున్నామని అగ్రకుల మానవ మృగాల మధ్య అవమానాలను భరిస్తూ మనిషిని మనిషిగా చూసే రోజుల కోసం ఎప్పుడు వస్తాయోని ఎదురు చూస్తున్నామని ఈ నాటికి దళితుల బతుకులు మారడం లేదని చాలా గ్రామాలలో దళితులంటే చిన్నచూపు చూస్తున్నారని మనిషిగా చూడడం లేదని, మీరు అంటరాని వాళ్ళు మిమ్మలను అందరూ లాగా సమానంగా చూడలేము సేవలు చేయడం లేదని, హోటల్లో, మంగలి షాపులలో అవమానాలకు గురవుతున్నామన్నారు. హోటల్లో కూడా దళితులకు కటింగ్, సేవింగ్ చేయడం లేదని, ఈ సమస్యలపై పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకొని వెళ్ళినా పట్టించుకోవడం లేదని, పక్షపాతం చూపిస్తున్నారని అవేర్నెస్ కార్యక్రమాలు చేపట్టి అంటరానితనం నిర్మూలనకై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని దళితులందరూ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్లిన మరచిపోయారని ఇప్పటికైనా మా సమస్యలను గుర్తించి మా గ్రామాలలో మనిషిని మనిషిగా చూడాలని వారు విన్నవించుకున్నారు.

## కుటుంబ సమస్యలతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

**మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలింపు**

ఉరవకొండ డిసెంబర్ 4 ప్రభాతవార్త



ఆత్మహత్యాయత్నం చేసిన హరిజన వన్న

మండల పరిధిలోని ఆమిద్యాల గ్రామానికి చెందిన హరిజన వన్నప్ప బుధవారం రాత్రి ఆత్మ హత్యాయత్నం చేశాడు. అపస్మారక స్థితిలో పడి ఉన్న అతన్ని సన్నిహితులు గమనించి 108 కు సమాచారం అందించ గా అంబులెన్స్ గ్రామానికి చేరుకొని అతన్ని ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రాథమికచికిత్స అనంతరం వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్స కై జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. కుటుంబ సమస్యలతో వన్నప్ప ఆత్మహత్యాయత్నం చేసినట్లు పోలీసుల ద్వారా తెలిసింది.

## తహశీల్దార్ కార్యాలయానికి కంప్యూటర్లు అందజేత

-లేపాక్షి ఆలయ ఛైర్మన్ కరణం రామానందన్

లేపాక్షి, డిసెంబర్ 4 ప్రభాతవార్త




తహశీల్దార్‌కు కంప్యూటర్ అందచేస్తున్న రామానందన్

లేపాక్షి మండల రెవెన్యూ కార్యాలయంలో లేపాక్షి ఆలయ కమిటీ ఛైర్మన్ కరణం రామానందన్ రెండు కంప్యూటర్లను తహశీల్దార్ సౌజన్యలక్ష్మికి అందచేశారు. కార్యాలయానికి కంప్యూటర్ల సౌకర్యం అవసరమని కోరడంతో తాను రెండు కంప్యూటర్లను అందచేసినట్లు రామానందన్ తెలిపారు. ఈ సందర్భంగా రామానందన్ మాట్లాడుతూ మండలంలోని రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్న తహశీల్దార్ సూచన మేరకు కంప్యూటర్లను అందచేయడం జరిగిందన్నారు. అదేవిధంగా రైతు సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## క్షని కావేశంలో ప్రాణాలు తీసుకున్న యువతి

రాయదుర్గం, డిసెంబర్ 04 ప్రభాతవార్త:



మృతి చెందిన తనుజా ఫైల్‌ఫోటో

డాక్టర్ కావాల్సిన ఓ యువత క్షనికావేశంలో తన ప్రాణాలను తీసుకున్న సంఘటన బుధవారం వెలుగులోకి వచ్చిం ది. పట్టణ సమీపంలోని పైతోట వద్ద వెళు తున్న రైతు నుండి కిందకు దూకి ఆత్మ హత్యకు పాల్పడింది. బంధువులు, పోలీసు లు తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రంలోని గుల్బర్గా జిల్లా సేడం పట్టణా నికి చెందిన తనుజా(22) మెడికల్ కళాశాల లో సీటు రాకపోవడంతో మనస్తాపంకు గురై మంగళవారం కుటుంబ సభ్యులకు ఫోన్‌చేసి తాను ఆత్మహత్య చేసుకుంటు న్నట్లు తెలిపిందన్నారు. కుటుంబ సభ్యులు ఆందోళన చెంది కర్ణాటకలోని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. దీంతో కర్ణాటక పోలీసులు తనుజా ఆచుకి కోసం దర్యాప్తు చేపట్టారు. అయితే బుధవారం ఉదయం పైతోట సమీపంలో రైలు గ్యాగ్‌మాన్ నగేష్ మృతదేహాన్ని గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రైల్వే పోలీసులు ఆ యువతి వివరాలకోసం దర్యాప్తు చేపట్టారు. మృత దేహం తనుజాదేన్నన విషయాన్ని గుర్తించారు. వెంటనే పోలీసులు వారి కుటుంబ సభ్యలకు సమాచారం అందించారు. పూర్తి వివరాలు రైల్వే పోలీసుల దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## సోలార్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఆర్జే రత్నాకర్

**పుట్టపర్తి రూరల్, డిసెంబర్ 04 ప్రభాతవార్త:**

శ్రీసత్యసాయి ఇనిస్టిట్యూట్ ఆఫ్ హైయర్‌లర్నింగ్ వైట్ ఫీల్డ్‌లోని నర్సింగ్ కళాశాలలో 180 రీజుతి సౌర విద్యుత్ ప్లాంట్ ను బుధవారం సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ ఆర్జే రత్నాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ విద్యుత్ ప్లాంట్ ను కోటి కంటే ఎక్కువ ఖర్చుతో నెలకొల్పడం జరిగిందన్నారు. ఈ సౌర విద్యుత్ ప్లాంట్ ద్వారా 8001000 యూనిట్లను ఉత్పత్తి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుందరేష్ DC (డైరెక్టర్, SSSIHMS వైట్‌ఫీల్డ్) మరియు SSSCT మరియు SSSIHMS నుండి ఇతర సీనియర్ కార్యదర్శుల సమక్షంలో రత్నాకర్ (మేనేజింగ్ ట్రస్టీ) మరియు మనోహర్ శెట్టి (ట్రస్టీ) పాల్గొన్నారు.

## నూతన ప్రార్థన మందిరం ప్రారంభోత్సవం

గుమ్మఘట్ట, డిసెంబర్ 04 ప్రభాతవార్త:



కేక్‌కట్ చేస్తున్న ఫాస్టర్లు.


దేవుని ఆలయాలు పరమును మంచిని సూచించేవి రాయదుర్గం పట్టణంలో నూతప యోరుషలేము ప్రార్థన మందిరం పాస్టర్ ఇజక్ శాముల్ నిర్మించిన ప్రార్థన మందిరం బుధవారం ప్రారంభోత్సం జరిగింది ఈ కార్యక్రమం రెవెరెండ్ శాంత మూర్తి రాష్ట్ర ఉత్తమ సామాజిక సేవా అవార్డు గ్రహిత చల్లా కిషోర్ చౌదరి లు ప్రార్థనతో ప్రారంభించి సమాజం ఎన్నో రుగ్మాతలుతో సమతమయ్యే ప్రజలను సన్మానం నడిపించేది మందిరాలు అని అన్నారు. అనంతరం సెమీ క్రిస్మస్ కేకు ను కట్‌చేశారు. ఈ కార్యక్రమంలో సేవకులు ఏఫ్రాత మందిరం శ్యాముల్, అగ్రికల్చర్ సీనియర్ అసిస్టెంట్ ఆనందరాజ్, విలేఖరి ప్రభుదాస్, రోజ్లీ రాజేష్, పాష్టర్ జాన్ పాల్, అనంతపురం జాన్సన్, సైలేష్, గోనబావి జాన్సన్, రోజ్ మేరీ, డాక్టర్ హెబ్బీ తదితరులు పాల్గొన్నారు

# 10 వికెట్ల తేడాతో నెగ్గిన ఇండియా

## యుఎఇ 137 రన్స్‌కు ఆలౌట్



**ఢిల్లీ:** ఆసియా కప్‌లో ఇవాళ జరిగిన మ్యాచ్‌లో ఇండియా -19 జట్టు 10 వికెట్ల తేడాతో యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యూఏఈ) జట్టుపై విజయం సాధించింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన యూఏఈ జట్టు 44 ఓవర్లలో 137 రన్స్‌కు ఆలౌటైంది. రాయన్ అత్యధికంగా 35 రన్స్ చేశాడు. యుదజిత్ గుహ 3 వికెట్లు తీసుకోగా, చేతన్ శర్మ, హార్దిక్ రాజ్‌లు చెరి రెండు వికెట్లు తీసుకున్నారు. 138 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇండియా జట్టు సునాయాసంగా విజయాన్ని అందుకున్నది. 1601 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 143 రన్స్ చేసి 10 వికెట్ల తేడాతో భారత్ విక్టరీ కొట్టింది. వైభవ్ సూర్యవంశీ 76 పరుగులు, ఆయుష్ మాత్రే 67 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. వైభవ్ ఇన్నింగ్స్‌లో ఆరు సిక్సర్లు, మూడు ఫోర్లు ఉన్నాయి. కాగా కోటి రూపాయలు పెట్టి వైభవ్‌ను ఐపీఎల్‌లో రాజస్థాన్ జట్టు కొన్న విషయం తెలిసిందే.




# జాతీయ క్రీడల షెడ్యూల్ ఖరారు

## ఉత్తరాఖండ్‌లో జనవరి 28 నుండి ఫిబ్రవరి 14 వరకు

**ఢిల్లీ:** 38వ జాతీయ క్రీడల నిర్వహణ తేదీలు ఖరారు అయ్యాయి. ఈ జాతీయ క్రీడలకు ఉత్తరాఖండ్ వేదిక కానుంది. ఈ క్రీడలకు 2025, జనవరి 28 నుండి ఉత్తరాఖండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ 36వ క్రీడల తేదీ, జాబితాను విడుదల చేస్తూ అధికారిక లేఖను విడుదల చేసింది. 38వ జాతీయ క్రీడలను ఉత్తరాఖండ్లో జనవరి నుండి ఫిబ్రవరి వరకు నిర్వహించనున్నట్లు భారత ఒలింపిక్ సంఘం ఒక లేఖను విడుదల చేస్తూ అధికారికంగా ప్రకటించింది. ఈ పోటీలలో ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ 32 ఒలింపిక్ క్రీడలతో పాటు, ఉత్తరాఖండ్ లోని నాలుగు స్థానిక క్రీడలను చేర్చింది. మల్కామ్, యోగాసన్, రాఫ్టింగ్, కలరిపయట్టులను స్థానిక క్రీడలుగా చేర్చారు. ।వీతి తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఉత్తరాఖండ్ రాష్ట్ర క్రీడల మంత్రి రేఖా ఆర్య సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది వారి సన్నాహాలకు ఆమోదముద్ర లాంటిదని అన్నారు. షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఆయా తేదీల ప్రకారం ఉత్తరాఖండ్ ఇప్పటికే సన్నాహాలు చేస్తోందని, ఈ తేదీలను ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా సిఫార్సు చేశారని రేఖా ఆర్య తెలిపారు. ఈ కార్యక్రమం అనేక విధాలుగా చారిత్రాత్మకంగా నిలుస్తుందని ఆవిడ అన్నారు. రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ.. ఇది తమకు అపూర్వమైన అవకాశమని, తమ రాష్ట్ర క్రీడాకారులు సొంత మైదానంలో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వగలరని ఆమె అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడాకారుల సన్నద్ధత శరవేగంగా సాగుతున్నదని, ఉత్తరాఖండ్ క్రీడాకారులు ఈసారి రాష్ట్రానికి పతకాల పట్టికలో ముందు వరుసలో స్థానంలో నిలుపుతారని రేఖ ఆర్య అన్నారు.

# వరల్డ్ చెస్ ఛాంపియన్ షిప్‌లో మళ్లీ డ్రా

**ఢిల్లీ:** ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లో భారత్, చైనాకు మధ్య మ్యాచ్ మళ్లీ డ్రా అయింది. భారత్ తరపున దొమ్మరాజు గుకేశ్, చైనా తరపున డింగ్ లిరెన్ మధ్య జరుగుతున్న వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్ మ్యాచ్ గత కొన్ని రౌండ్‌లుగా డ్రాల పరంపర కొనసాగుతోంది.వీరిద్దరి మధ్య జరిగిన ఏడో గేమ్ కూడా




మరోసారి డ్రాగా ముగిసింది. ఛాంపియన్‌షిప్ సమరంలో ఇది వరుసగా నాలుగో డ్రా కావడం విశేషం. ఐదు గంటల 22 నిముషాల పాటు సాగిన గేమ్‌లో 72 ఎత్తుల తర్వాత ఆటను ముగించేందుకు గుకేశ్, లిరెన్ అంగీకరించారు. అయితే కీలక దశలో గెలిచే స్థితిలో నిలిచిన గుకేశ్ దాన్ని వృధా చేసుకోవడం అతడిని నిరాశ పరిచే అంశమైంది. తెల్ల పావులతో ఆడిన గుకేశ్ ఓపెనింగ్ నుంచే దూకుడుగా ఆడి ప్రత్యర్థిపై వత్తిడి పెంచాడు. గుకేశ్ 44వ ఎత్తు తర్వాత లిరెన్ ఓటమికి బాట పడినట్లుగా కనిపించింది. అయితే ఈ గెలుపు అవకాశాన్ని వాడుకోలేక గుకేశ్ వేసిన 45వ ఎత్తు లిరెన్ మళ్లీ కోలుకునేలా చేసింది. ఏడు గేమ్‌ల తర్వాత ఇద్దరూ చెర 3.5 పాయింట్లతో ఉన్నారు.

# డబ్ల్యుటిసి రేసులో ఆ 2 ఔట్




## జరిమానా, పాయింట్లలో కోత

### బిగ్ షాకిచ్చిన ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్

**ఢిల్లీ:** జట్లలో కీలక మార్పులు చోటు చేసుకుంటునన ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసు చాలా ఉత్కంఠగా మారింది. భారత్‌తో సహా కొన్ని జట్లు ఇప్పటికీ రేసులో నిలిచాయి. ఆస్ట్రేలియాలో విజయంతో ఆరంభించి తన స్థానాన్ని మెరుగుపరుచుకున్న టీమ్‌ఇండియా, ఇప్పుడు అడిలైడ్‌లో జరిగే రెండో టెస్టులో మరింత పటిష్ఠం చేసుకోవాలనుకుంటోంది. అయితే, ఈ టెస్టుకు ముందు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) రెండు జట్లపై చర్యలు తీసుకుని ఈ రెండు జట్లకు రెట్టింపు శిక్ష విధించింది. ఈ జట్లు న్యూజిలాండ్, ఇంగ్లాండ్. క్రైస్ట్‌చర్చ్‌లో ఇరు జట్ల మధ్య టెస్ట్ సిరీస్‌లో మొదటి మ్యాచ్ జరిగింది. ఇందులో న్యూజిలాండ్, ఇంగ్లండ్ జట్లు సమయానికి ఓవర్‌లను పూర్తి చేయలేక పోయాయి. ఈ కారణంగా, ఇప్పుడు రెండు జట్లకు జరిమానా విధించింది. కొన్ని పాయింట్లను కూడా తగ్గించింది. క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 8 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. కేవలం 4 రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో ఆతిథ్య న్యూజిలాండ్ ఘోర పరాజయాన్ని చవి చూసింది. ఇటీవల భారత పర్యటనలో టీమ్ ఇండియాను 30తో క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితిలో, కివీస్ నుంచి స్వదేశంలో మెరుగైన ప్రదర్శన ఆశించారు. అంతేకాకుండా, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరుకోవాలనే ఆశలు కూడా పెరిగాయి. అయితే, 2021 టెస్ట్ ఛాంపియన్ న్యూజిలాండ్ అవకాశాలు దాదాపు ఇప్పుడు ముగిశాయి. ఈ ఓటమితో న్యూజిలాండ్ ఇప్పటికే షాక్‌కు గురైంది. ఇప్పుడు స్లో ఓవర్ రేట్ కారణంగా పాయింట్లు తగ్గడంతో పరిస్థితి మరింత దిగజారింది. ఆ తర్వాత ఐసీసీ కూడా మందలించింది. తాజాగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఓవర్లు పూర్తి చేయనందుకు ఇరు జట్లకు శిక్ష విధించింది. మ్యాచ్‌లో అంపైర్లు స్లో ఓవర్ రేట్లకు ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌లను దోషులుగా నిర్ధారించారని ఐసిసి ప్రకటించింది. దీంతో మ్యాచ్ రిఫరీ డేవిడ్ బూన్ ఇరు జట్లకు శిక్షను ఖరారు చేసింది. ఈ మ్యాచ్‌లో, రెండు జట్లూ నిర్ణీత సమయానికి 3 ఓవర్లు వెనుకబడి ఉన్నాయి. ఆ తర్వాత రెండు జట్ల మొత్తం 11 మంది ఆటగాళ్లలో 15 శాతం మ్యాచ్ ఫీజును మినహాయించాలని రిఫరీ నిర్ణయించారు. అలాగే, నిబంధనల ప్రకారం వెనుకబడిన ప్రతి ఓవర్‌కు ఒక పాయింట్ కోత విధించారు. ఈ విధంగా న్యూజిలాండ్, ఇంగ్లండ్ చెరో 3 పాయింట్లు కోల్పోయాయి. ?దీంతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసుకు చేరుకోవడంలో వీటి పరిస్థితి దాదాపు మరింత దిగజారింది.

# బంగ్లాదేశ్ చారిత్రాత్మక విజయం



## 108 పరుగుల తేడాతో వెస్టిండీస్ చిత్తు

**ఢిల్లీ:** వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో బంగ్లాదేశ్ చారిత్రాత్మక విజయం సాధించింది. ఆతిథ్య వెస్టిండీస్‌ను ఏకంగా 101 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. తద్వారా కరేబియన్ గడ్డపై పదిహేనేళ్లలో తొలి టెస్టు గెలుపు నమోదు చేసింది. అంతేకాకుండా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్-2023-25 పాయింట్ల పట్టికలో వెస్టిండీస్‌ను వెనక్కి నెట్టింది. కాగా రెండు టెస్టులు, మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడేందుకు బంగ్లాదేశ్ కరేబియన్ పర్యటనకు వెళ్లింది. ఈ క్రమంలో ఇరు జట్ల మధ్య అంటిగ్వా వేదికగా తొలి టెస్టు జరుగగా, విండీస్ 201 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. దీంతో సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. అయితే రెండో టెస్టులో మాత్రం బంగ్లాదేశ్ వెస్టిండీస్‌కు ఊహించని షాకిచ్చింది. జాకర్ అలీ బ్యాట్‌తో, తైజుల్ ఇస్లాం బాల్‌తో చెలరేగడంతో బ్రాత్ వైట్ బృందాన్ని మట్టికరిపించింది. జమైకా వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బంగ్లా తొలుత బ్యాటింగ్ చేసింది. బ్యాటర్లంతా నామమాత్రపు స్కోర్లకే పరిమితం కావడంతో తొలి ఇన్నింగ్స్‌ల 164 పరుగులకే ఆలైట్ అయింది. ఓపెనర్ షాద్‌మన్ ఇస్లాం 64 పరుగులు, కెప్టెన్ మెహదీ హసన్ మిరాజ్ 36 పరుగులతో రాణించడంతో ఈ మేర స్కోరు సాధించింది. ఇందుకు బదులిచ్చేందుకు సిద్ధమైన విండీస్ 146 పరుగులకే కుప్పకూలింది. బంగ్లా యువ పేసర్ నహీద్ రాణా 5 వికెట్లతో చెలరేగి విండీస్ బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించాడు. ఈ క్రమంలో 18 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన బంగ్లాదేశ్ 268 పరుగులు సాధించింది. కెప్టెన్ మెహదీ హసన్ మిరాజ్ 42 పరుగులతో రాణించగా, వికెట్ కీపర్ బ్యాటరన జాకర్ అలీ 91 పరుగులతో దుమ్ములేపాడు. ఈ నేపథ్యంలో పర్యాటక బంగ్లాదేశ్ వెస్టిండీస్ ముందు 287 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. అయితే టార్గెట్‌ను ఛేదించే క్రమంలో వెస్టిండీస్‌ను ప్రారంభం నుంచే బాంగ్లా బౌలర్లు తిప్పలు పెట్టారు. ముఖ్యంగా సిన్నన్నర్ తైజుల్ ఇస్లాం ఓపెనర్లలో మ ఐకేల్ లాయిస్ 6 పరుగులతో పాటు, కెప్టెన్ బ్రాత్‌వైట్ 43 పరుగుల వద్ద ఔట్ చేసి వికెట్ల పతనానికి నాంది పలకగా, పేసర్లు టస్కిన్ అహ్మద్, హసన్ మహమూద్, నహీద్ రాణా అతడికి సహకారం అందించారు. ?ఇక విండీస్ బ్యాటర్లలో కేవం హాడ్జ్ 55 పరుగులతో అర్ధ శతకం చేసి కాసేపు పోరాడే ప్రయత్నం చేయగా, తైజుల్ ఇస్లాం అతడిని పెవిలియన్‌కు పంపి మరోసారి దెబ్బ కొట్టాడు. ?క నహీద్ రాణా షమార్ జోసెఫ్ 8 పరుగులకు 10వ వికట్‌గా వెనక్కి పంపడంతో విండీస్ కథ ముగిసిపోయింది. 185 పరుగలకే వెస్టిండీస్ ఆలౌట్ కాగా, బంగ్లా 101 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. తద్వారా సిరీస్‌ను 1-1తో సమం చేసింది.

# విశ్వసనీయ వాణిజ్య కేంద్రంగా భారత్

**న్యూఢిల్లీ, డిసెంబరు 4:** ప్రపంచంలో అత్యంత సమర్థమతమైన, విశ్వసనీయ వాణిజ్య కేంద్రంగా అవతరించడమే భారత్ లక్ష్యమని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా ప్రకటించారు. ఆర్థిక ఆపరేటర్ల (ఏఈవోలు) భాగస్వామ్య విస్తరణ, సమగ్ర స్వేచ్ఛా ఆర్థిక కేంద్రాలు, వినూత్నమైన విధానాలను



ప్రోత్సహించడం వల్ల ఇది సాధ్యమవుతుందని చెప్పారు. సులభమైన వాణిజ్యం, అంతర్జాతీయ అనుసంధానతతో నూతన బెంచ్‌మార్క్‌లను (ప్రమాణాలు) ఏర్పాటు చేయాలనే భారత్ సత్యం అని ఢిల్లీలో జరిగిన అంతర్జా తీయ ఎఇఒల సదస్సులో భాగం గా మల్హోత్రా తెలిపారు, టెక్నాలజీ, విశ్వాసం రెవెన్యూ విభాగా నికి రెండు స్తంభా లుగా పేర్కొన్నారు. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల నిర్వహణలో భారత్ టెక్నాలజీని అమలు చేస్తున్నట్లు చెప్పారు. అప్పీళ్లు, రీఫండ్‌లు చెల్లింపులు తదితర సేవలన్నీ ఆన్‌లైన్‌లో అందిస్తున్నట్లు వివరిం చారు. బిలియన్ల కొద్దీ బిల్లులను యేటా జారీ చేస్తు న్నాం. టెక్నాలజీసాయం లేకుండా ఈ స్థాయిలో నిర్వహ ణ సాధ్యంకాదు. భారత్ అన్ని పోర్టు లను ఆటోమేట్ చేయాలను కుంటోంది. 20 ప్రధాన పోర్టుల్లో 17 పోర్టులు ఇప్పటికే ఆటో మేట్‌గామారాయి.పోర్టుల్లో అన్నిసేవలను, అన్నిసమయా ల్లో ఎలక్ట్రానిక్ రూపం లో అందించేందుకు కృషి చేస్తున్నాం అని పేర్కొ న్నారు.

## మరో సిమెంట్ కంపెనీపై అదానీ ఫోకస్ !

**ముంబై, డిసెంబరు 4:** దాదాపు రెండేళ్లగా అదానీ గ్రూప్ సిమెంట్ వ్యాపారంలో కొనుగోళ్లను చేపడుతోంది. అంబుజా, ఏసీసీ సిమెంట్స్ నుంచి ఇప్పటి వరకు దాదాపు అరడజనుకు పైగా కంపెనీల్లో కీలక వాటాలను కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. దీంతో అదానీ గ్రూప్ సిమెంట్ వ్యాపారంలో మొదటి స్థానంలో ఉన్న బిర్లాలకు చెందిన అల్ట్రాటెక్‌తో పోటీ పడుతోంది. ఈ క్రమంలో అదానీ గ్రూప్ మరో కీలక కొనుగోలు కోసం సిమెంట్ రంగంలో చర్చలు కొనసాగిస్తోందని వార్త వెలుగులోకి వచ్చింది. తాజాగా అదానీ గ్రూప్ సంస్థ అంబుజా సిమెంట్ ప్రస్తుతం స్టార్ సిమెంట్ కంపెనీలో కీలక వాటాల కొనుగోలు కోసం చర్చలు జరుపుతున్నట్లు వెల్లడైంది. అదానీ తన వ్యాపార విస్తరణ ప్రణాళికలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. చర్చలు ఏ స్థాయిలో ఉన్నాయి. లావాదేవీ వివరాలు వంటి విషయాలు బయటకు రానప్పటికీ ఈ డీల్ మూల్యాంకనం కోసం కన్సల్టెన్సీ సంస్థ ఇవై నియమించినట్లు తెలిసింది. ఈ విషయంపై ఇప్పటి వరకు అదానీ గ్రూప్ కానీ, స్టార్ సిమెంట్ కానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దేశంలోని ఈశాన్య ప్రాంతంలో స్టార్‌సిమెంట్ కంపెనీకి మెజారిటీ మార్కెట్ వాటా ఉన్నందున ఈ వ్యూహాత్మక కొనుగోలు జరుగుతోందని నిపుణులు చెబుతున్నారు. ఈశాన్య రాష్ట్రాల్లో సిమెంట్ వ్యాపారంలో కింగ్



గా కొనసాగుతున్న స్టార్ సిమెంట్ సంస్థకు ప్రస్తుతం 7.7 మెట్రిక్ టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థం ఉన్నాయి. అయితే 2030 నాటికి కంపెనీ దీనిని దాదాపు 25 మెట్రిక్ టన్నుల వార్షిక ఉత్పత్తి స్థాయిలకు పెంచాలని చూస్తున్నట్లు సమాచారం. కంపెనీకి మేఘాలయలో కంపెనీకి ఉత్పత్తి ప్లాంట్ ఉంది. 2001లో స్థాపించబడిన కంపెనీ దేశంలోని పేరుగాంచిన సిమెంట్ కంపెనీల జాబితాలో స్థానాన్ని దక్కించుకుంది.

## గగనతలంలో 17 కోట్ల మంది!

**ముంబై, డిసెంబరు 4:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య 16,417 కోట్లకు చేరుకోవచ్చని అంచనా. 2023-24లో పర్యాటకుల సంఖ్య 710 శాతం పెరిగే అవకాశం ఉందని రేటింగ్ ఏజెన్సీ ఇక లాజా నివేదిక అందించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగంలో దేశీయంగా 7.93 కోట్ల మంది విమానాల్లో రాకపోకలు సాగుదారు. 2023 24 ఏప్రిల్ సెప్టెంబర్‌లో 5.3 శాతం వార్షిక వృద్ధి నమోదైంది. తీవ్రమైన వడి గాలులు, ఇతర వాతావరణ సంబంధ అంతరాయాలతో 2024 ఏప్రిల్-సెప్టెంబర్ కాలం పాక్షికంగా ప్రభావితమైంది. భారతీ య విమానయాన సంస్థలకు అంతర్జాతీయ ప్రయాణికుల ట్రాఫిక్ వృద్ధి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో 16.2 శాతంగా ఉంది ఇకపై వివరాలు ద్వితీయార్ధం పుంజుకో వచ్చు. 2024 ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య విమానయాన సంస్థల ఆదాయాలు పెరిగాయి. విమా నాలు నిలిచిపోయాడు. అధిక ఇంధన ధరలు ఇందుకు కారణం. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థం ప్రయాణీకుల సంఖ్య ఏరిగి ఆదాయం పుంజుకోవొచ్చని అంచనా. ఎయిర్లైన్స్ వ్యయాలనిర్మాణం సాధారణంగా రెండు విషయాల రైన్ ఫ్యూయల్ (ఏటిఎవ్) ధరలు, రూపాయి మారకు కదలిక ఆధారంగా ఉంటుంది. ధరతో 202425 మొదటి ఎనిమిది నెలల్లో సగటు ఏటిఎవ్ ధరలు 6.8కాలం తగ్గి కిలోలీటరుకు రూ.36,192కు చేరుకున్నాయి. మొత్తం వ్యయా ల్లో ఇంధన ఖర్చులు దాదాపు 30 నుంచి 40 శాతం వరకు ఉంటాయి. నిర్వహణ వ్యయాలు 3550 శాతంగా ఉన్నా యి. విమానాల లీజు చెల్లింపులు, ఇందన ఖర్చులు, విమానాలు, ఇంజన్ నిర్వహణ వ్యయాలు డాలర్ పరంగా నిర్ణయించబడతాయి. కొన్ని విమానయాన సంస్థలు విదేశీ కరెన్సీ రుణాన్ని కలిగి ఉన్నాయి. దేశీయ



విమానయాన సంస్థలు కూడా తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనుగుణంగా వచ్చే ఆదాయాలపై విదేశీ కరెన్సీలో నికర చెల్లింపులు చేయాల్సిన రేటింగ్ ఏజెన్సీ. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయా ణికుల ట్రాఫిక్‌లో నిరంతర వృద్ధి మధ్య భారతీయ విమానయాన పరిశ్రమపై స్థిర(స్టేబుల్)రేటింగ్‌ను కొనసాగించండి. 2024-25లో విమానయాన పరిశ్రమనష్టం రూ.2,000 రూ.3,000 కోట్ల వరకు ఉంటుందని చెబుతోంది.

## స్టీల్‌మ్యాన్ టెలికం షేర్ల ర్యాలీ

**ముంబై, డిసెంబరు 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు ఒడిదొడుకుల్లో ఉన్నప్పటికీ కొన్ని కంపెనీల షేర్లు మాత్రం అవేవీ పట్టిం చుకోకుండా రాకెట్ వేగంతో దూసుకుపోతున్నా యి. అయితే ఏకంగా 20శాతం పెరిగి స్టాక్ మార్కెట్లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న కంపెనీ షేర్లు టాక్ ఆఫ్ ది టౌన్ కావటానికి కారణం ముఖేష్ అంబానీ కంపెనీ అని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. స్టీల్‌మ్యాన్ టెలికాం కంపెనీ షేర్లు ఇంట్రాడేలో ఏకంగా 20శాతం అప్పర్ సర్క్యూట్ తాకింది. ఇన్వెస్టర్ల నుంచి షేర్ల కొనుగోలు కోసం భారీగా స్పందన రావటంతో ఒక్కో షేరుధర ఈక్రమంలో రూ.154.80 రేటు వద్దకు ఇంట్రాడేలో చేరుకున్నాయి. అయితే కంపెనీ షేర్లలో హఠాత్తుగా భారీ పెరుగుదల రావటం, ఇన్వెస్టర్లు షేర్ల కొనుగోలు కోసం ఆతృతపడటానికి పెద్ద కారణం ఒకటి ఉంది. కంపెనీ రిలయన్స్ జియో సంస్థ నుంచి ఏకంగా రూ.147 కోట్ల విలువైన వర్క్ ఆర్డర్ పొందినట్లు వెల్లడి కావటంతో స్టాక్ ధర రాకెట్ వేగం తో పరుగులు పెట్టడం ప్రారంభించింది.కంపెనీ స్టాక్ ఎక్స్చేంజ్ ఫైలింగ్స్ ప్రకారం,ఇండోర్ స్మాల్ సెల్స్, ఇండోర్ అండ్ అవుట్ డోర్ వైఫై, ఎంటర్‌ప్రైజ్ యూబీఆర్ నిర్వహణ కోసం ఫ్రంటెండ్, బ్యాక్ ఎండ్ మరియూ సూపర్‌వైజరీ టీమ్‌ను అందిస్తుంది. ఈడీల్ దాదాపు 3 ఏళ్లపాటు ఉండనుందని తెలుస్తోంది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 123.84 కోట్ల కంటే అంబానీ సంస్థ నుంచి పొందిన ఆర్డర్ విలువ చాలా ఎక్కువగా ఉండటంగమనార్హం. టెలికాం పరిశ్రమలో కంపెనీకి సర్వీస్ ప్రొవైడర్‌గా గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందే. కమ్యూనికేషన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను నిర్వహించడం, విస్తరించడంపై కంపెనీ దృష్టి సారిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా రెండవ అతిపెద్ద టెలికాం మార్కెట్ గా ఉన్న భారత్ గడచిన దశాబ్ధ కాలంగా రిలయన్స్ జియో ఎంట్రీతో టెక్నాలజీ పరంగా కూడా భారీ మార్పులను చూస్తోంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Plot no B11 & B12, Industrial Park, Bellary Road, Anantapur. Phone :9848996402 Mail. vaartthaatp@gmail.com, RNI No. 70088/97, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/18-20 **Air Surcharge:** Delhi : 40 Ps.